తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | మంగళవారం - 27 - మే - 2025 | సంపుటి : 3 | సంచిక : 1 | పేజీలు : 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# నెలాఖరులో మంత్రివర్గ విస్తరణపై ప్రకటన..

- సామాజికవర్గాల వారీగా కసరత్తు
- వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎస్‌సి,ఎస్‌టి, మైనారిటీలకు అవకాశం?
- మంత్రివర్గ విస్తరణపైనా చర్చలు
- మరో రెండు రోజులు ఢిల్లిలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు) :** పీసీసీ కార్యవర్గం ఎంపికకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్టు ఆ పార్టీ వర్గాల తాజా సమాచారం. ఈ నెలాఖరున పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణను కూడా అధిష్ఠానం తేల్చేపనిలో ఉన్న ట్టు తెలిసింది. నీతి అయోగ్ సమావేశంలో పాల్గొనడానికి ఢల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. సుమారు గంటకు పైగా వీరి మధ్య చర్చలు సాగాయి. రేవంత్‌తో పాటు పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఉన్నారు.సోమవారం ఉదయం వేణుగోపాల్‌తో కలిసి రాహుల్‌గాంధీని కూడా సీఎం రేవంత్‌రెడ్డి కలువనున్నారని తెలిసింది. అలాగే మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే అపాయింట్‌మెంట్ లభించడంతో మరో రెండు రోజుల పాటు సీఎం రేవంత్‌రెడ్డి ఢల్లీలోనే ఉంటారని తెలిసింది. మూడు రోజులుగా ఢల్లీలో మకాం వేసిన పీసీసీ అధ్యక్షు డు మహేశ్‌కుమార్‌గౌడ్ ఇప్పటికే పీసీసీ కార్యవ ర్గం ఎంపికపై తమ ప్రతిపాదనలను పార్టీ పెద్దల ముందు ఉంచినట్టు తెలిసింది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా కలిసి కార్యవర్గం ఎంపి క ప్రతిపాదనలపై మహేశ్‌కుమార్‌గౌడ్ చర్చించినట్టు తెలిసింది. పీసీసీ అధ్యక్షుడు, అధిష్ఠానం సంయుక్తంగా చేసిన కసరత్తుపై తుదిగా సీఎం రేవంత్‌రెడ్డితో అధిష్ఠానం చర్చించాక, పీసీసీ కా ర్యవర్గం, మంత్రివర్గ విస్తరణ రెండిరటిపై స్పష్టత రానున్నదని ఈ వర్గాల సమాచారం. పీసీసీ కా ర్యవర్గం ఖరారు దాదాపు ఒక కొలిక్కి రావడంతో ఈ నెలాఖరున ప్రకటించే అవకాశం ఉన్నట్టు తె లిసింది. ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు ఈ మూడు పదవులలో ఉన్న సామాజిక వర్గాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ లో, ప్రభుత్వంలో ప్రాతినిధ్యం లభించని సామాజిక వర్గాలకు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం కల్పించబోతున్నట్టు తెలిసింది. ఎస్టీ, ఎస్సీ (మాదిగ), మైనార్టీ ఈ మూడు సామాజిక వర్గాలకు చెందిన వారికి వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం దక్కబోతున్నట్టు తెలిసింది. అలాగే కార్యవర్గంలో కీలకమైన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులుగా సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని కసరత్తు చేసినట్టు తెలిసింది. పీసీసీ కార్యవర్గం ఎంపిక కొలిక్కి రావడంతో పార్టీ అధిష్ఠానం మంత్రివర్గ విస్తరణపై ఇక దృష్టి సారించినట్టు తెలిసింది. ఈ నెలఖారున పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించి, వచ్చే నెల జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం సూచనప్రాయంగా అంగీకరించినట్టు ఈ వర్గాల సమాచారం. మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించే అంశం వల్లనే జాప్యానికి కారణంగా చెబుతున్నారు.డిప్యూటీ సీఎం, స్పీకర్ రెండు కీలక పదవులు మాల సామాజిక వర్గానికి అవకాశం కల్పించడంతో కనీసం మంత్రివర్గంలో అయినా తమకు ప్రాధాన్యత కల్పించాలని మాదిగ సామాజిక వర్గం చేస్తోన్న డిమాండ్‌ను అధిష్ఠానం సీరియస్‌గా తీసుకొని ఆ దిశగా కసరత్తు చేస్తోన్నట్టు తెలిసింది. మంత్రివర్గంలో ఇప్పటికే మాదిగ సామాజిక వర్గం నుంచి మంత్రి దామోదర రాజనరసింహకు ప్రాతినిధ్యం కల్పించినప్పటికీ ఆయన తమ సామాజిక వర్గం కాదని ఆరుగురు మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేల వాదనతో అధిష్ఠానం ఏకీభవించినట్టు తెలిసింది. దీంతో మాదిగ సామాజిక వర్గం నుంచి మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే అంశంపై సందిగ్ధత నెలకొన్నట్టు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఢల్లీకి వెళ్లిన సందర్భంగా ఆరుగురు మాదిగ ఎమ్మెల్యేలు మరోసారి తమ డిమాండ్‌పై అధిష్ఠానంతో చర్చించాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. మరోవైపు అధిష్ఠానం పెద్దలకు కూడా లిఖిత పూర్వకంగా వారు లేఖ రాసారు.మంత్రివర్గ విస్తరణలో తమ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డికి శుక్రవారం లేఖ అందజేసిన విషయం తెలిసిందే. వీరిలో ఎమ్మెల్యేలు మందుల సామేల్ (తుంగతుర్తి), కవ్వంపల్లి సత్యనారాయణ (మానకొండూరు), వేముల వీరేశం (నకిరేకల్), తోట లక్ష్మీకాంతరావు (జుక్కల్), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), కాలె యాదయ్య (చేవెళ్ల)లు ఉన్నారు. తమ కోటాలో మంత్రివర్గంలో ఉన్న దామోదర రాజనర్సింహ మాదిగ కాదని, ఆయనది ఉపకులమని వారు తమ లేఖలో పేర్కొన్నారు. మాదిగ సామాజిక వర్గ జనాభా రాష్ట్రంలో 2011 జనగణన ప్రకారం 33 లక్షల మంది ఉన్నారని, మాలలకు డిప్యూటీ సిఎం, స్పీకర్ పదవి దక్కడంతో మంత్రివర్గంలో అయినా తమకు చోటు కల్పించాలని ఆ లేఖలో వారు పేర్కొన్నారు.

## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్
# పుతిన్ పై హత్యాయత్నం!?

**హెలికాప్టర్‌పై డ్రోన్ల దాడి జరిగినట్లు ఊహాగానాలు**

**(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పై హత్యాయత్నం జరిగినట్లు తెలుస్తోంది. పుతిన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌పై డ్రోన్ల దాడి జరిగినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గుంపులు గుంపులుగా వస్తున్న డ్రోన్ల మధ్యలో పుతిన్ హెలికాప్టర్ చిక్కుకున్నట్లు చెప్పారు. అయితే ఆ దాడి నిజమే అని ఎయిర్ డిఫెన్స్ డివిజన్ కమాండర్ యురీ దాస్కిన్ తెలిపారు.గత మంగళవారం కుర్స్క ప్రాంతంలో పుతిన్ పర్యటించారు. ఏప్రిల్‌లో ఉక్రెయిన్ దళాల నుంచి ఆ ప్రాంతం విముక్తి పొందింది. ఈ నేపత్యంలో ఆ ప్రాంతాన్ని పుతిన్ విజిట్ చేశారు. తన పర్యటన సమయంలో గవర్నర్ అలెగ్జాండర్ కిన్షెటిన్‌ను కలివారు. అయితే ఆ సమయంలో ఉక్రెయిన్ డ్రోన్లు.. పుతిన్ హెలికాప్టర్‌ను టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది.ఛానల్ రష్యా 1కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. శత్రు దేశం డ్రోన్లతో దాడి చేసిందని, ఆ దాడి సమయంలో పుతిన్ తన హెలికాప్టర్‌లో ఉన్నారని, సమర్థవంతంగా తమ దళాలు ఆ డ్రోన్ దాడిని తిప్పికొట్టినట్లు కమాండర్ దాస్కిన్ తెలిపారు. కుర్స్క ప్రాంతంలో పుతిన్ పర్యటిస్తున్న సమయంలో.. అసాధారణ రీతిలో యూఏవీలను ఉక్రెయిన్ వదలింది. అయితే తమ దళాలు 46 యూఏవీలను కూల్చినట్లు రష్యా కమాండర్ పేర్కొన్నారు.డ్రోన్ల దాడి సయమంలో తమ వైమానిక రక్షణ దళాలు యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ కంబాట్ విన్యాసాలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రెసిడెంట్ హెలికాప్టర్ క్షేమంగా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. శత్రు డ్రోన్లను తిప్పికొట్టామని, ఏరియల్ టార్గెట్లను పేల్చివేసినట్లు దాస్కిన్ తెలిపారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సుమారు 764 ఉక్రెయిన్ డ్రోన్లను నేలకూల్చినట్లు రష్యా పేర్కొన్నది. శనివారం, ఆదివారం కూడా వందల సంఖ్యలో మానవరహిత వైమానిక వాహనాలను ధ్వంసం చేసినట్లు చెప్పారు. యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఈయూ దేశాల సహకారంతో రష్యాపై దాడులకు ఉక్రెయిన్ తెగిస్తున్నట్లు విదేశాంగ మంత్రి తెలిపారు.



సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) రజతోత్సవ సంబురాల పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మెన్ అల్లం నారాయణ తదితరులు



## చెత్త సమస్యలను పరిష్కరించడం కోసం ప్రీ మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్

**జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**

**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు) :** బస్తీలు, కాలనీల్లో చెత్త సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిశుభ్రకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రీ మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని ఎన్‌బీటీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను మేయర్ ప్రకటించారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా బంజారాహిల్స్ వార్డులోని అన్ని బస్తీలు, కాలనీల్లో 14 మంది సభ్యులతో కూడిన బృందాలు పర్యటించి చెత్తకుప్పలు తొలగించడం, నిర్మాణ వ్యర్థాలను తొలగించేలా అవగాహన కల్పించడం, దోమల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించనున్నారని అన్నారు.



# తెలంగాణ విద్యుత్ శాఖ కార్మికులకు
# రూ.1 కోటి బీమా పథకం

## దేశంలోనే ప్రథమం: డిప్యూటీ సీఎం భట్టి

- విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబానికి కోటి రూపాయల చెక్కు
- కారుణ్య నియామక ఉత్తర్వులు జారీ – కుటుంబానికి మద్దతుగా ప్రభుత్వం
- ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమైన గొప్ప నిర్ణయాలు: డిప్యూటీ సీఎం
- దేశంలోనే తొలిసారి కార్మికుడికి రూ.1 కోటి బీమా పథకం
- సింగరేణి నుంచి విద్యుత్ సంస్థల వరకు – బీమా పథకం విస్తరణ
- విద్యుత్ కార్మికులకు భరోసా కలిగించే సంక్షేమ పాలన
- మొత్తం శాఖ కార్మికులకూ ఉత్తేజం కలిగించిన నిర్ణయం

**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)**

విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన కార్మికుడికి కోటి రూపాయల బీమా అందిచే పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు సోమవారం ఉదయం ప్రజాభవన్‌లో బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసి పథకాన్ని ప్రారంభిచారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. దీంతో పాటు మృతుడు భార్యకు విద్యుత్ శాఖలో కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పిస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు.



తెలంగాణలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులు కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త బీమా పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పథకం కింద, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ కార్మికుల కుటుంబాలకు రూ. 1 కోటి బీమా మొత్తం అందించబడుతుంది. ఈ క్రమంలోనే ఎన్‌పీడీసీఎల్‌లో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన జోగు నరేశ్ కుటుంబానికి ఈ పథకం కింద రూ. 1 కోటి చెక్కు అందజేయడంతో పాటు, ఆయన భార్యకు కారుణ్య నియామకం ఉత్తర్వులు జారీ చేశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన కార్మికుడికి కోటి రూపాయల బీమా చెక్కు అందించడం దేశంలో ఇదే తొలిసారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే ఇందిరమ్మ రాజ్యంలోనే ఇలాంటి గొప్ప నిర్ణయాలు సాధ్యమవుతాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి బీమాను అందుబాటులోకి తీసుకురాలేదని తెలిపారు.

ప్రమాదానికి గురైన కార్మికులకు, వారి కుటుంబాలకు అండగా ఉండేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ పథకాన్ని తొలుత సింగరేణిలో ప్రవేశపెట్టి, తర్వాత విద్యుత్ సంస్థలకూ విస్తరించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కార్మికులకు రూ.కోటి బీమా ఎంతో భరోసానిస్తుందని ఆయన అన్నారు. ఇది కేవలం ఒక్క కుటుంబానికే కాదని.. మొత్తం విద్యుత్ శాఖ కార్మికుల ఉత్తేజమని డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల
# ముఖాముఖి లబ్ధిదారులే నిర్మాణకర్తలు

## ఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులు

**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)**

“ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కలలో కూడా అనుకోలేదు. 10 15 సంవత్సరాల నుంచి గుడిసెలు, రేకుల షెడ్డుల్లోనే ఉంటున్నాం. పిల్లలు పెద్ద అవుతున్నారు. సరిపోవడం లేదు. ఉన్నదాంట్లోనే సర్దుకుంటున్నాం. ఎన్నో ఏండ్ల నుంచి కిరాయి ఇంట్లో ఉంటున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చింది. స్లాబ్ వేసుకున్నాం. నాలుగు లక్షల రూపాయిలు ఇచ్చారు. కొద్దిరోజుల్లో ఇంటి పనులు పూర్తిచేసుకుంటాం. మా గృహ ప్రవేశానికి సిఎం రేవంత్ రెడ్డి సార్‌ను తీసుకొని మీరు రావాలి సార్.. మీరు వస్తే జొన్న రొట్టెలు పెడతాం యాటను కూడా కోస్తాం.. రేవంత్ రెడ్డి సార్ మీరందరరూ తినే సన్న బియ్యం మాకు కూడా ఇస్తుండు. ఆ బియ్యంతో భోజనం పెడతాం.” “ఇది రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల మనోగతం”.. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయం నుంచి ఇందిరమ్మ లబ్దిదారులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గంటన్నర పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారులతో మాట్లాడిన సందర్భంలో లబ్దిదారుల వ్యక్తం చేసిన మనోగతం..

ఖమ్మం జిల్లా ఉమ

ఇందిరమ్మ ఇల్లు వచ్చింది .. చాలా సంతోషంగా ఉంది. బేస్‌మెంట్ , గోడలకు ఇప్పటి వరకు రూ.2 లక్షలు ఇచ్చారు. స్లాబ్ కూడా వేశాము. సొంత ఇల్లు ఉండాలన్న మా కోరికను రేవంత్ రెడ్డి సార్ తీర్చారు.

లక్ష్మి కొడంగల్, బొమ్మరాస్ పేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామం ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డాం. రేవంత్ రెడ్డి సార్ ఇల్లిచ్చిండు. మీరు డబ్బులిస్తున్నారు. ఇవాళ కూడా స్లాబ్‌కు రూ. 2 లక్షలు వచ్చినయ్. రేవంత్‌రెడ్డి సార్ ను తీసుకొని మీరు గృహ ప్రవేశానికి రావాలి సార్. యాటను కోస్తా , సిఎం సార్ ఇస్తున్న సన్నబియ్యంతో భోజనం పెడ్తా. తప్పకుండా రావాలి సార్

సుభావతి నిర్మల్ జిల్లా కలలో కూడా ఇల్లు వస్తుందనుకోలేదు. ఇద్దరు పిల్లలు .ఆడపిల్లను లా చదివిస్తున్నా. మగ పిల్లాడ్ని బిటెక్ చదివిస్తున్నా. గుడిసెలో ఉంటున్నాం. ఆ రేవంత్ రెడ్డి సార్ దేవుడిలా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిండు. ఆ ఇంటికి మీరు వచ్చి రిబ్బన్ కట్ చేయాలి.

లబ్దిదారులే నిర్మాణకర్తలు ఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులు

పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు చురుకుగా సాగుతున్నాయని త్వరలో గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటారని పేదింటి ఆడపడుచుల ఆహ్వానాన్ని స్వీకరించి వీలైన చోట్ల గృహ ప్రవేశానికి వెళ్తానని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈనెల 19వ తేదీ నుంచి ఈ వారానికి సంబంధించి లబ్దిదారులకు 14.44 కోట్ల రూపాయిలను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇండ్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు ఇందులో 7,824 ఇండ్లు బేస్‌మెంట్ ,895 ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో 64 ఇండ్లు శ్లాబ్ ల వరకు పూర్తయ్యాయని తెలిపారు.

గత ప్రభుత్వం చేసిన ఆరిక విధ్వంసం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్ధికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా సరే ప్రతి సోమవారం లబ్దిదారులకు నిధులను విడుదల చేసితీరుతామన్నారు.ఒక్క రోజుకూడా ఇందిరమ్మ లబ్దిదారుడు నిధుల కోసం ఎదురు చూడకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమ చేస్తాం. రాష్ట్రంలో ఇంతవరకు బేస్మెంట్ పూర్తి అయిన 5,682 ఇండ్లకు లక్ష చొప్పున రూ. 56.82 కోట్లు, గోడలు పూర్తి అయిన 497 ఇండ్లకు రూ. 2లక్షల చొప్పున రూ. 9.94 కోట్లు, స్లాబు పూర్తయిన 33 ఇండ్లకు 4లక్షల చొప్పున రూ. 1.32 కోట్లు విడుదల చేశామన్నారు. మొత్తంగా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ. 68.08 కోట్లు అందజేశామని తెలిపారు.

గత సోమవారం మే 19 తేదీనాటికి బేస్మెంట్ పూర్తయిన 5140 ఇండ్లకు రూ. 51.40 కోట్లు అందజేశామని, ఈరోజున 1072 ఇండ్లకు రూ. 10.72 కోట్లు విడుదల చేశామన్నారు. దీంతో ఇంతవరకు బేస్మెంట్ పూర్తయిన 6212 ఇండ్లకు రూ.62.12 కోట్ల రూపాయిలను లబ్దిదారులకు అందజేశామన్నారు. గోడలు పూర్తయిన ఇండ్లకు సంబంధించి గత సోమవారం వరకు 224 ఇండ్లకు రూ.2.24 కోట్లు విడుదల చేయగా ఈరోజు 306 ఇండ్లకు రూ. 3.06 కోట్లు విడుదల చేశామన్నారు. స్లాబులు పూర్తయిన 33 ఇండ్లకు ఈ రోజునచ రూ. 0.66 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో ప్రభుత్వం యొక్క పర్యవేక్షణ ఉంటుందే తప్ప నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం చేపట్టడం లేదు. లబ్దిదారులు తమ స్థలానికి అనుగుణంగా తమకు ఇష్టమైన రీతిలో 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మించుకునే సౌలభ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 250 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ జరుగుతోందని, లబ్దిదారులకు ఇంజనీర్లు నిర్మాణ పనుల్లో తగు సహకారాన్ని అందించాలని, వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా లబ్దిదారులను ప్రోత్సహించాలని మంత్రి పొంగులేటి సూచించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# యాపిల్.. భారత్‌లో ప్లాంట్లు నిర్మించుకోవచ్చు!


యాపిల్ తన ప్లాంట్లను నిర్మించడానికి భారత్‌కు వెళ్లొచ్చని, కానీ ఆ టెక్ కంపెనీ సుంకాలు లేకుండా అమెరికాలో తన ఉత్పత్తులను విక్రయించడానికి వీలుండదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా అణుశక్తిని పెంచడానికి ఓవల్ కార్యాలయంలో బహుళ కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేసిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'టిమ్ కుక్ యాపిల్ ప్లాంట్లు నిర్మించడానికి భారతదేశానికి వెళ్తున్నానని నాతో అన్నారు. అక్కడకు వెళ్లడం ఫర్వాలేదు కానీ సుంకాలు లేకుండా ఇక్కడ ఆ ఉత్పత్తులను విక్రయించడం కుదరదని చెప్పాన'ని ట్రంప్ వెల్లడించారు. ఐఫోన్లను అమెరికాలో సుంకాలు లేకుండా విక్రయించుకోవాలంటే ఇక్కడే ఉత్పత్తి చేయాలని నేను ప్రతిపాదించానని తెలిపారు. దీనికి యాపిల్ సుముఖంగా లేకపోతే 25 శాతం సుంకాలు చెల్లించి ఇక్కడ ఉత్పత్తులను విక్రయించుకోవాల్సి ఉంటుందని వివరించారు. భారత్‌లో తయా



రయ్యే ఐఫోన్లపై అమెరికా సుంకాలు విధించినప్పటికీ మన దేశంలో ఐఫోన్ల తయారీ ఖర్చు అమెరికాలో కంటే తక్కువే అవుతుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) తన నివేదికలో వెల్లడించింది. భారత్‌లో తక్కువ ఉత్పత్తి వ్యయాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు వంటివి దీనికి దోహదం చేస్తాయని పేర్కొంది.


జీటీఆర్ఐ నివేదిక ప్రకారం..: భారత్‌లో ఒక ఐఫోన్ అసెంబ్లింగ్ ఖర్చు సుమారు 30 డాలర్లు కాగా, అమెరికాలో 390 డాలర్లు వెచ్చించాల్సి ఉంటుంది. భారత్‌లో కార్మికుల జీతాలు తక్కువగా ఉండటమే దీనికి కారణం. మన దేశంలో ఒక కార్మికుడికి నెల సంపాదన సగటున 230 డాలర్లు (రూ.19,000). అదే అమెరికాలో కనీస వేతన చట్టాల ప్రకారం ఈ సంపాదన 2,900 డాలర్ల (రూ.2.4 లక్షలు) వరకు ఉంటుంది. అంటే దాదాపు 13 రెట్ల వ్యత్యాసం ఉంది. అలాగే భారత ప్రభుత్వం అందించే పీఎల్ఐ పథకం కూడా యాపిల్‌కు అదనపు లాభాల్ని అందిస్తోంది. దీంతో ఐఫోన్లపై 25% సుంకం విధించినా భారత్‌లో చౌకగానే తయారవుతాయి.

## కేంద్రం బిగ్ షాక్..
## ఈ నంబర్లపై యూపీఐ లావాదేవీలు నిలిపివేత!



భారత ప్రభుత్వం ఒక పెద్ద ప్రకటన చేసింది. ఇప్పటి నుండి అనేక మొబైల్ నంబర్లకు ఖూI చెల్లింపులు చేయలేరు. దేశంలోని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆర్థిక మోస ప్రమాద సూచిక సాంకేతికతను ప్రవేశపెట్టింది. ఈ సేవ అన్ని మొబైల్ నంబర్‌లను విశ్లేషిస్తుంది. వాటిలో ఇది అధికరిస్క్ మొబైల్ నంబర్‌లపై యూపీఐ లావాదేవీలను బ్లాక్ చేస్తుంది. దేశంలో ఆర్థిక నేరాలను గుర్తించి నిరోధించడానికి ఈ కొత్త సాధనాన్ని రూపొందించామని ప్రభుత్వం తెలిపింది. 'దేశంలో సురక్షితమైన ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికి రూపొందించబడిన ఒక పెద్ద డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌లో ఈ కొత్త ఖీRI వ్యవస్థ భాగం' అని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకు యూపీఐ లావాదేవీల నష్టాలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. వీటిలో ాష్ట్రశీఅవూవ, దీష్ట్రaతీaA, ాaవ్ఎ, Gశీశ్‌స్త్రశ్రీవ¸ాaవ వంటి పెద్ద కంపెనీలు ఉన్నాయి. భారతదేశంలోని మొత్తం యూపీఐ లావాదేవీలలో 90 శాతం ఈ ప్లాట్‌ఫామ్‌లకే పరిమితం అయ్యాయి. ఈ ఎఫ్ఆర్ఐ వ్యవస్థ ప్రాథమికంగా ఏదైనా సైబర్ నేరంలో పాల్గొన్న లేదా ధృవీకరణ ప్రక్రియకు ప్రమోట్ చేయబడని లేదా నియంత్రణ సంస్థ నియమాలను ఉల్లంఘించిన మొబైల్ నంబర్‌లను గుర్తిస్తుందని టెలికాం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సాంకేతికత ఈ సంఖ్యలన్నింటినీ రిస్క్ ఆధారంగా ఈ క్రింది విధంగా విభజిస్తుంది. మీడియం, హై, సీరియస్‌లీ హై. ఈ విభజన నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డేటా (ఖూI లావాదేవీలు) ప్రకారం జరుగుతుందని తెలిపింది. ఈ విభజన జాబితా అన్ని వాటాదారులకు రియల్‌టైమ్ ప్రాతిపదికన పంపిస్తుంది. ప్రమాదకర మొబైల్ నంబర్లను త్వరగా గుర్తించడం సులభం అవుతుంది. ఒక వ్యక్తి అంత హైరిస్క్ మొబైల్ నంబర్‌లో యూపీఐ లావాదేవీ చేయడానికి వెళితే, ఆ యూపీఐ యాప్ ఆటోమేటిక్‌గా ఆ లావాదేవీలన్నింటినీ ఆపి బ్లాక్ చేస్తుంది. కస్టమర్‌కు మరో హెచ్చరిక సందేశం పంపిస్తుంది. అలాగే యూపీఐ ద్వారా మీడియంరిస్క్ నంబర్‌కు డబ్బు పంపేటప్పుడు కస్టమర్‌లకు హెచ్చరిక సందేశం పంపిస్తుంది. లావాదేవీని మాన్యువల్‌గా పూర్తి చేయమని అడుగుతారు

## తాజ్‌మహల్ వద్ద అత్యంత అధునాతన యాంటీ డ్రోన్ వ్యవస్థ



**ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన తాజ్‌మహల్‌కు ముప్పవాటిల్లుతుందనే బెదిరింపుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. గగనతలంలో తలెత్తే ప్రమాదాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు అత్యాధునిక యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడిరచారు. తాజ్‌మహల్ ప్రాంగణంలో యాంటీ డ్రోన్ వ్యవస్థను నెలకొల్పుతామని, ఇది 7 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తుందని భద్రతా వ్యవహారాల పర్యవేక్షణాధికారి ఏసీపీ సయ్యద్ అరిబ్ అహ్మద్ తెలిపారు. ప్రస్తుతం ప్రధాన గోపురం నుంచి 200 మీటర్ల పరిధిలో ఈ వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుందని, ఈ ప్రాంతంలోకి ఏదైనా డ్రోన్ ప్రవేశిస్తే దాని సిగ్నల్‌స్‌ను గుర్తించి, స్వయంచాలకంగా జామ్ చేసి పని చేయకుండా చేస్తుందని ఆయన వివరించారు. దీనిని 'స్టాప్‌కిల్'గా వ్యవహరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ యాంటీ డ్రోన్ వ్యవస్థ నిర్వహణపై పోలీసు సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని, త్వరలోనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడిరచారు.**

## అమెరికాకు బంగ్లాను అమ్మేస్తున్నారు

మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని తాత్కాలిక ప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా విమర్శించారు. తన అవామీలీగ్ పార్టీ ని యూనస్ సర్కార్ నిషేధం విధించడాన్ని ఆమె ఖండిరచారు. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. తన పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో షేక్ హసీనా ఆడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. యూనస్ తీవ్రవాద గ్రూప్ ల సాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వంపై అధిపత్యాన్ని చేజిక్కించుకున్నారని ఆమె విమర్శించారు.విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమం ఉధృతంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, బంగ్లాదేశ్ నుంచి పరారైన తర్వాత 2024 ఆగస్టు 7న మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి తాత్కాలిక నాయకుడుగా నియమితులయ్యారు.డిసెంబర్ లోగా బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ హెచ్చరించిన నేపథ్యంలో యూనస్ రాజీనామా చేస్తానని బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో షేక్ హసీనా ఈ విమర్శలు చేశారు. తన ప్రభుత్వంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన యూనస్ తన ప్రభుత్వం తీవ్రంగా కంట్రోల్ చేసిన టెర్రరిస్ట్ లకే ప్రభుత్వ పగ్గాలు అప్పగించారని ఆమె విమర్శించారు. సెయింట్ మార్టిన్స్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్ ను బంగ్లా తొలి ప్రధాని ఆమె తండ్రి ముజిబుర్ రహ్మాన్ అంగీకరించలేదని, దానికోసమే ఆయన తన ప్రాణాలు అర్పించారని, అలాగే తాను అధికారంలో ఉన్నంతకాలం దేశాన్ని అమ్మాలని తాను ఎన్నడూ అనుకోలేదని షేక్ హసీనా వివరించారు.



## నిన్న యాపిల్.. నేడు శామ్‌సంగ్





భారత్‌లో తయారైన ఐఫోన్లను అమెరికాలో ఎక్కడ విక్రయించినా ఇరవై ఐదు శాతం సుంకం విధిస్తానని యాపిల్ కంపెనీని హెచ్చరించిన కొన్ని గంటలకే దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శామ్‌సంగ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. శామ్‌సంగ్ సహా అమెరికా వెలుపల తయారయ్యే ఏ కంపెనీ ఫోన్ అయినా వాటికి టారిఫ్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఓవల్ కార్యాలయం వెలుపల ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ 'మరిన్ని కంపెనీలూ సుంకాలు చెల్లించాల్సిందే. అది శామ్‌సంగ్ కావచ్చు. ఐఫోన్‌ను ఉత్పత్తి చేసే మరో కంపెనీ కావచ్చు. ఆ కంపెనీలు తమ ఫోన్లను ఇక్కడ తయారు చేస్తే సుంకం ఉండదు' అని చెప్పారు. యాపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు సుంకాల విషయాన్ని గతంలోనే చెప్పానని ట్రంప్ అంతకుముందు అన్నారు. 'అమెరికాలో విక్రయించే మీ ఐఫోన్లు ఇక్కడే తయారు కావాలని, అంతే కానీ భారత్‌లోనో మరో చోటో తయారైతే సుంకాలు విధించక తప్పదని చాలాకాలం క్రితమే ఆయనకు తెలిపాను. ఒకవేళ వేరే దేశంలో ఐఫోన్‌ను తయారు చేస్తే యాపిల్ కంపెనీ కనీసం 25 శాతం సుంకం చెల్లించాల్సి ఉంటుంది' అని అన్నారు. యాపిల్ కంపెనీ భారత్‌కు వెళ్లి అక్కడ ప్లాంట్లు నిర్మిస్తే తనకేమీ అభ్యంతరం లేదని, అయితే అది టారిఫ్ లేకుండా అమెరికాలో తన ఉత్పత్తులను అమ్మలేదని ఓవల్ కార్యాలయం వద్ద ట్రంప్ స్పష్టం చేశారు. 'ప్లాంట్లు నిర్మించడానికి భారత్ వెళతానని టిమ్ చెప్పారు. ఆయన భారత్ వెళితే ఓకే. కానీ మీరు టారిఫ్ లేకుండా ఇక్కడ ఐఫోన్లను అమ్మలేరు' అని ట్రంప్ అన్నారు.

## ఆపిల్ ట్రంప్ బెదిరింపులకు తలొగ్గుతుందా?



భారతదేశంలో లేదా అమెరికా కాకుండా మరే ఇతర దేశంలో ఐఫోన్‌లను తయారు చేస్తే కనీసం 25 శాతం సుంకాలు చెల్లించాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం ఐఫోన్ తయారీదారు ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌ను హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇంతలో చైనా అమెరికా మధ్య సుంకాల యుద్ధం ప్రారంభమైన తర్వాత కంపెనీ తన ఉత్పత్తి కేంద్రాన్ని చైనా నుండి భారతదేశానికి మార్చడానికి పూర్తి సన్నాహాలు చేసింది. ఇప్పుడు మరో ప్రశ్న తలెత్తుతుంది. ట్రంప్ బెదిరింపులకు కుక్ తలొగ్గుతాడా? అని. కొన్ని వర్గాలను ఉటంకిస్తూ, ఆపిల్ వంటి ప్రధాన సాంకేతిక సంస్థ భారతదేశంలో తన తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలనే నిర్ణయంలో ఎటువంటి మార్పు ఉండదని కేంద్ర ప్రభుత్వం ఆశావాదంతో ఉందని జచీచీవషం18 నివేదించింది. ఇందులో కంపెనీ రాజకీయ ఒత్తిడి కంటే దాని లాభాలకే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుంది. భారతదేశంలో ఐఫోన్‌లను తయారు చేయడం వల్ల తక్కువ ఖర్చులు, ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు, మెరుగైన సరఫరా మొదలైన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ప్రయోజనాలకు కంపెనీ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. ట్రంప్ ఒత్తిడి ఉన్నప్పటికీ ఆపిల్ లాభాల మార్జిన్లను పరిశీలిస్తుందని తాను విశ్వసిస్తున్నానని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ప్రస్తుతం, ఆపిల్ యునైటెడ్ స్టేట్స్‌లో స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేయడం లేదు. చాలా ఐఫోన్‌లు చైనాలో తయారవుతున్నాయి. అయితే భారతదేశం ఇప్పుడు ఆపిల్ మొత్తం ఉత్పత్తిలో దాదాపు 15 శాతం వాటాను కలిగి ఉంది. ఇది సంవత్సరానికి దాదాపు 40 మిలియన్ యూనిట్లు. మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ తన ఐఫోన్‌లలో 60 శాతానికి పైగా భారతదేశంలో తయారు చేసింది. దీని ఉత్పత్తి విలువ వి22 బిలియన్లు అని అంచనా.

## ఇండియన్ స్టార్టప్‌తో జతకట్టిన యమహా..





యమహా కంపెనీ త్వరలో రివర్ ఇండి ఆధారంగా సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లో విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. రాబోయే యమహా ఈవీకు ఆర్‌వై 01 అనే కోడ్ నేమ్ కూడా ఉంది. రివర్ ఇండి ఈవీ స్కూటర్ మాదిరిగానే బ్యాటరీ నిర్వహణ వ్యవస్థ, పవర్ ట్రెయిన్‌ను ఉపయోగిస్తుందని పలు నివేదికల ద్వారా స్పష్టమైంది. జపాన్‌కు చెందిన యమహా మోటార్ కంపెనీ ఫిబ్రవరి 2024లో రివర్ ఇండి కంపెనీ సుమారు 40 మిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టింది. రివర్ ఇండీ భాగస్వామ్యంతో కొత్త యమహా ఆర్‌వై01 ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ పండుగ సీజన్‌తో ఉత్పత్తి ప్రారంభించి ఈ సంవత్సరం చివరి నాటికి లాంచ్ అవుతుందని భావిస్తున్నారు.ఈ కొత్త ఈవీ భారతదేశం, అమెరికా, యూరప్లోని యమహా గ్లోబల్ ఇంజనీరింగ్ బృందాలు అభివృద్ధి చేస్తున్నాయి. యమహా డిజైన్ మరియు బ్రాండ్ ఎథోస్‌తో వచ్చే ఈ స్కూటర్ లాంచ్ అయినా ఇంజనీరింగ్, టెస్టింగ్, పరిశోధన, అభివృద్ధి, అన్నీ రివర్ కంపెనీ ద్వారా నిర్వహిస్తారు. డిజైన్ ఫైనల్ అయిన తర్వాత యమహా ఆర్‌వై ఈవీ స్కూటర్‌ను బెంగళూరులోని రివర్ కంపెనీ తయారు చేస్తుంది. ఇక్కడి నుంచే ఈ స్కూటర్ ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేస్తారు. దీని వల్ల దేశంలో ఉత్పత్తి పరిమాణం పెరుగడంతో ఖర్చులు నియంత్రణలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. యమహా వంటి గ్లోబల్ కంపెనీ పవర్ ట్రెయిన్, ఇంజనీరింగ్, బ్యాటరీ ఇంటిగ్రేషన్, టెస్టింగ్తో కూడిన భారతీయ ఎలక్ట్రిక్ వాహన స్టార్టప్‌ను విశ్వసించడం శుభపరిణామమని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల కోసం పెరుగుతున్న పరిశోధన, అభివృద్ధి, తయారీ సామర్థ్యాలకు నిదర్శనంగా ఈ భాగస్వామ్యంగా సాక్ష్యంగా నిలుస్తుందని నివేదికల్లో స్పష్టం చేస్తున్నారు. యమహా ఆర్‌వై 01 భారతదేశంలో ప్రారంభిస్తే టీవీఎస్ ఐక్యూబ్, ఏథర్ రిజ్టా, బజాజ్ చేతక్, హీరో విడీ వీ1 వంటి ఈవీ స్కూటర్లకు గట్టి పోటినిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## జాతీయ – అంతర్జాతీయం టూకీగా

### మధ్యప్రదేశ్‌లో దారుణ నిర్భయ ఘటన

**భోపాల్, తెలంగాణ ముచ్చట్లు:** మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో నిర్భయ ఉదంతాన్ని తలదన్నే ఘటన జరిగింది. ఖాండ్వాలోని ఖాల్వా ఆదివాసీ ప్రాంతంలో గిరిజన మహిళ ప్రత్యక్ష నరకం అనుభవించి , దిక్కులేని చావుకు గురైంది. అక్కడి రోహిణి చౌక్‌లో మహిళపై సామూహిక మానభంగం జరిగింది, మర్మాయవంలో ఇనుపరాడ్ జొప్పించి అమానుష రీతిలో హింసించి ఈ ఇద్దరు పిల్లల తల్లిపై అత్యాచారం జరిగింది. తీవ్ర రక్తస్రావంతో ఆమె ఆ తరువాత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. ఘటన గురించి తెలియగానే అక్కడికి చేరుకున్న పోలీసులకు అపస్మారక స్థితిలో పడి ఉన్న మహిళ శరీర భాగాలు ఛిద్రం అయి పడి ఉండగా , పక్కన ఉన్న ఇంట్లో ఆమెను తొలుత ఆమె బిడ్డ కనుగొంది. శరీరం పక్కన గర్భాశయం వెలుపలికి వచ్చి ఉంది. అయినా కొన ఊపిరితో చిత్రవధకు గురైంది. ఘటన తెలియగానే గ్రామస్థులు గుమికూడారు. వారి ఫిర్యాదు మేరకుకేసు నమోదైంది. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. గ్యాంగ్‌రేప్, హత్యాచారం గా కేసు నమోదు అయింది. బిజెపి ప్రభుత్వ మధ్యప్రదేశ్‌లో ఇప్పుడు జంగిల్ రాజ్ సాగుతోందని కాంగ్రెస్ పార్టీ నేత జితూ పట్వారీ వ్యాఖ్యానించారు. ఆదిమ యుగపు ఆటవిక ధోరణితో గిరిజనులు, అణగారిన వర్గాలకు దిక్కు లేకుండా పోయిందని ఈ పిసిసి నేత స్పందించారు.

### ఆర్జేడీ పార్టీ నుంచి తేజ్ ప్రతాప్ బహిష్కరణ

**పాట్నా, తెలంగాణ ముచ్చట్లు:** ఆర్జేడీ నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ ను పార్టీ అధినేత లాలు ప్రసాద్ పార్టీ నుంచి ఆరేళ్లపాటు బహిష్కరించారు. నైతిక విలువలు విస్మరించినందుకు ఈ చర్య తీసుకున్నట్లు లాలూ ప్రసాద్ వివరించారు. తేజ్ ప్రతాప్ సోషల్ మీడియాలో తన వ్యక్తిగత సంబంధాలపై పోస్ట్ పెట్టి, తర్వాత తొలగించినా, ఆ పోస్ట్ పై సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఐశ్వర్య తో చాలా కాలంగా రిలేషన్ షిప్ లో ఉంటే , 2018లో తేజ్ ప్రతాప్ ఎందుకు పెళ్లి చేసుకున్నారని చాలా మంది నిలదీశారు.దీంతో తేజ్ ప్రతాప్ నైతిక విలువలను విస్మరించడం సామాజిక న్యాయంకోసం ఆర్జేడీ సాగిస్తున్న పోరాటాన్ని బలహీనపరుస్తుందని లాలూ అన్నారు.తేజ్ ప్రతాప్ కార్యకలాపాలు, ప్రజా ప్రవర్తన, బాధ్యతారహితమైన ప్రవర్తన తమ కుటుంబ విలువలకు అనుగుణంగా లేవని, ఈ పరిస్థితిలో అతడిని పార్టీ నుంచి, కుటుంబం నుంచి తొలగిస్తున్నానని లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. ఇకనుంచి అతనికి పార్టీలోనూ, కుటుంబంలోనూ ఎలాంటి పాత్ర ఉండదన్నారు. ఆరేళ్లపాటు పార్టీ నుంచి వేటు వేశారు. తేజ్ ప్రతాప్ సోషల్ మీడియాలో ఫేస్ బుక్ లో ఒక పోస్ట్ పెట్టి తొలగించాడు. ఆ పోస్ట్ లో తన ప్రొఫైల్ లో ఒక అమ్మాయి ఫోటో ఫోటో పెట్టి ఆమె అనుష్క యాదవ్ అనీ, ఆమెతో 12 ఏళ్లు రిలేషన్ షిప్ లో ఉన్నానని చెప్పారు. 2018లో తేజ్ ప్రతాప్ యాదవ్ ఆర్జేడీ మాజీ మంత్రి చంద్రికా రాయ్ కుమార్తె ఐశ్వర్యను వివాహం చేసుకున్నాడు. కొన్ని నెలల తర్వాత వారిద్దరూ విడిపోయారు. దీంతో ఆర్జేడీ కార్యకర్తలతో సహా పలువురు తేజ్ ప్రతాప్ దుమ్మెత్తి పోస్తూ, ఎవరితోనో రిలేషన్ షిప్ పెట్టుకుని , ఐశ్వర్యను ఎందుకు పెళ్లి చేసుకున్నాడు. ఎందుకు విడిచి పెట్టాడు.. నైతిక బాధ్యతలేదా అని విమర్శించారు. తేజ్ ప్రతాప్ తన చర్యలతో కుటుంబం పరువు, పార్టీ పరువు తీస్తున్నాడన్న ఆగ్రహంతో లాలూ ప్రసాద్ అతడిపై చర్య తీసుకున్నారు.

### పోలీస్ స్టేషన్ పైకప్పు కూలి ఎస్ఐ మృతి

పోలీస్ స్టేషన్ పైకప్పు కూప్పకూలడంతో ఎస్ఐ మృతి చెందిన విషాద సంఘటన ఘజియాబాద్‌లో జరిగింది. ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు ఘజియాబాద్‌లోని అంకుర్ విహార్ ప్రాంతంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం పైకప్పు కూలిపోవడంతో 58 ఏళ్ల సబ్‌ఇన్‌స్పెక్టర్ ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. మృతి చెందిన ఎస్ఐని వీరేంద్ర మిశ్రాగా గుర్తించారు. ఇటీవల అంకుర్ విహార్‌లోని కార్యాలయంలో Aజూ కి వ్యక్తిగత సహాయకుడిగా వీరేంద్ర నియమితులయ్యారు.రాత్రి విధుల్లో ఉన్న ఆయన స్టేషన్ లోని ఓ గదిలో నిద్రిస్తున్న సమయంలో స్లాబ్ కూలిపోవడంతో తీవ్రంగా గాయపడి చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఉదయం పోలీసు సిబ్బంది కార్యాలయానికి వచ్చి చూడగా.. శిథిలాల కింద చిక్కుకున్న సబ్‌ఇన్‌స్పెక్టర్ మిశ్రాను గుర్తించి, ఆయనను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆయన అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఎటావా జిల్లాలోని ఆయన కుటుంబానికి సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

### ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి

రష్యా మొత్తం 367 క్షిపణులు, డ్రోన్లతో ఉక్రెయిన్ పై విరుచుకుపడిరది. ఈ దాడుల్లో కనీసం 12 మంది మరణించగా, డజన్ల కొద్దీ ప్రజలు గాయపడ్డారు. ఉక్రెయిన్ వైమానిక దళ ప్రతినిధి యూరీ ఇగ్నాత్ మాట్లాడుతూ, 2022లో పూర్తిస్థాయి దండయాత్ర మొదలైనప్పటి నుంచి ఉక్రెయిన్ భూభాగంపై ఇంత పెద్ద సంఖ్యలో వైమానిక ఆయుధాలతో జరిగిన దాడి ఇదే అత్యంత భారీది అని ఆయన పేర్కొన్నారు. కీవ్ నగరంలోనే నలుగురు మరణించగా, 16 మంది గాయపడ్డారు. డ్రోన్ శకలాలు పడి నివాస భవనాలు, ఒక వసతిగృహం దెబ్బతిన్నాయి. ''నిద్రలేని రాత్రి తర్వాత ఉక్రెయిన్‌లో ఇది ఒక కష్టతరమైన ఆదివారం ఉదయం'' అని విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహా సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జైటోమిర్ ప్రాంతంలో 8, 12, 17 ఏళ్ల ముగ్గురు చిన్నారులు మరణించిన వారిలో ఉన్నారు. ఖ్మెల్నిట్స్కీలో నలుగురు, మైకోలైవ్‌లో ఒకరు మృతిచెందారని అత్యవసర సేవల అధికారులు తెలిపారు. అనేక ప్రాంతాల్లో మంటలు చెలరేగాయి. మార?లివ్కా గ్రామంలో అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి.

### ఇండోనేషియా అధ్యక్షునితో చైనా ప్రధాని భేటీ

చైనా ప్రధాని లి కియాంగ్ ఆదివారం ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవొ సుబియాంటోతో భేటీ అయ్యారు. వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ మార్గాలపై చర్చలు జరపనున్నారు. బాహ్య సవాళ్లు పెరుగుతున్నప్పటికి ఈ ఏడాది చైనా ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని సాధించిందని ఉద్ఘాటించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో ప్రతిష్టంభన కొనసాగుతోందని అన్నారు. ఏకపక్షవాదం, రక్షణ వాదం పెరుగుతున్నాయని, బెదిరింపు ప్రవర్తన పెరుగుతోందని అన్నారు. ఆదివారం సాయంత్రం ఇండోనేషియా %% చైనా బిజినెస్ రిసెప్షన్‌లో లి కియాంగ్ ప్రసంగించనున్నారు. ఆయనతో పాటు చైనాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు సుమారు 60 మంది ఈ సమావేశంలో పాల్గొననున్నారు.ఇండోనేషియాలో మూడు రోజుల పర్యటన కోసం శనివారం లి కియాంగ్ జకార్తా చేరుకున్నారు. ఇది ఈ ఏడాది లి కియాంగ్ మొదటి విదేశీ పర్యటన.ఇండోనేషియా, చైనాలు బ్రిక్స్‌లో భాగస్వామ్య దేశాలుగా ఉన్నాయి.



## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:** స్టేషన్ ఘనపూర్ మునిసిపాలిటీ పరిధిలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య చేతుల మీదుగా మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ విద్యా సంవత్సరం (2025 2026)నకు సంబంధించిన ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఏం.ఈ.ఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాలు అందజేసేందుకు విద్యాశాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారని మండల విద్యా వనరుల కేంద్రంలో జిల్లా కేంద్రం నుండి తెచ్చిన పుస్తకాలను నిల్వ చేయడం జరిగిందని, అవి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలకు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాయని మన మండలానికి రావలసిన పుస్తకాలు మొత్తం 28146అని, ఇప్పటి వరకు సుమారుగా 21560 పుస్తకాలు జిల్లా గోదాం నుండి మండల కేంద్రానికి చేరాయని అన్నారు, వీటిని వేసవి సెలవులలో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరుగుతుందని, జూన్ నెలలో పాఠశాల ప్రారంభం నాడే విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

**80% పుస్తకాలు**

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కావలసిన పుస్తకాలు పరిగణలోకి తీసుకుంటే ఇప్పటివరకు 80% పుస్తకాలు అందాయని, ఇంకో 20 శాతం పుస్తకాలు చేరితే మండలానికి 100% పుస్తకాలు అందినట్టేనని అన్నారు.

**ద్విభాష మాధ్యమంలో**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే పుస్తకాల్లో ఓవైపు తెలుగు మరోవైపు ఆంగ్లంలో ముద్రణ ఉంటుందని తెలుగు మాధ్యమం నుంచి ఆంగ్లంలో సులువుగా అర్థమవుతుందని ఉద్దేశంతో ఇలా ముద్రించారని ఈ విధానంలో గత రెండేళ్ల నుండి ముద్రిస్తున్నారని, దీనిపై క్యూఆర్ కోడ్ ఉంటుందనీ, పుస్తకాలకు వరుస సంఖ్యను ముద్రిస్తారని అవి పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టారనీ, బ్లాక్ మార్కెట్ల విక్రయిస్తే సులువుగా గుర్తించేలా ప్రభుత్వ స్టిక్కర్ ఉంటుందని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ పాఠశాలసముదాయల ప్రధానోపాధ్యాయులు, యన్ టి బుక్స్ జిల్లా మేనేజర్ మిసరగండ్ల సంపత్, పాఠశాల సిబ్బంది శ్రీకాంత్, మమత యం ఆర్ సిసిబ్బంది గిరి, సునీత, లవన్, జ్యోతి, రమేష్ పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పల చంద్రశేఖర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** ప్రైవేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి( సీఎంఆర్ఎఫ్) చెక్కులను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ సోమవారం పంపిణీ చేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో ముగ్గురికి చెక్కులు అందజేశారు. నగరంలోని సారధి నగర్ కు చెందిన తంగేళ్లపల్లి కాంతమ్మకు రూ. 31వేలు, ముదిగొండ మండలం చిరుమర్రి కి చెందిన గాలి నాగమ్మకు రూ. 11వేలు, ఎర్రుపాలెం మండలం ఇనగాలికి చెందిన వేమిరెడ్డి జయమ్మకు రూ. 20 వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తోందని, వేగవంతంగా చెక్కులు మంజూరు చేస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ విజయ వంతం

**మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య**

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు** స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ ఘన్పూర్ ఉన్నత పాఠశాల నందు ఈ నెల 8వ తారీఖు నుండి నిర్వహిస్తున్న యంగ్ ఇండియా క్యాంప్ ముగింపు కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిసరగండ్ల సంపత్, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు తేది 8.5.25 నుండి ప్రారంభమై తేది 26.5.25 నేటితో ముగుస్తున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు ఎన్నో నూతన విషయాలను నేర్చుకుని ఉన్నారని, అలాగే వేసవి సెలవులలో ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండేలా సమ్మర్ క్యాంప్ ఒక రకంగా దోహద పడిందని, విద్యార్థిని విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంప్ లో నేర్చుకున్న అంశాలను వారి ఉన్నత చదువులకు దోహదపడేలా కృషి చేసుకోవాలని అన్నారు, విద్యార్థిని విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించడంలో సహకరించిన ఇన్స్పెక్టర్ లకు అలాగే సమ్మర్ క్యాంప్ విజయవంతం అయ్యేలా కృషిచేసిన అందరికీ అభినందలు తెలియ చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్, కరుణాకర్, కళ్యాణి మరియు బాక్సింగ్, కరాటే టీచర్లు,ఇన్స్ట్రక్టర్ లు శ్రవంతి, లక్ష్మి, రమేష్, సునీత, సిబ్బంది మమత, శిరీష, తదితరులు పాల్గొన్నారు

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి..

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బి. సీతమ్మ, షేక్ రజియా సుల్తానా, ఎం.సావిత్రి తమకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు రెండవ లిస్ట్ లోకి వెళ్ళాయని పంచాయతీ కార్యదర్శి చెబుతున్నారని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలోనే ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

వేంసూరు మండలం కుంచపర్తి గ్రామానికి చెందిన కర్ణి దుర్గ తాను పూరి గుడిసెలో ఉంటున్నానని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన పి. రాంబాబు గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు తెలిపారు.

తల్లాడ మండలం బాలప్పేట గ్రామానికి చెందిన జి. వీరయ్య తాను 2008 నుంచి బాలప్పేట గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద సీనియర్ మేట్ గా పని చేస్తున్నానని, తనకు ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉపాధి కల్పించాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరికి బస్సు వేయండి సారూ....!

**మినిస్టర్‌ను వేడుకుంటున్న హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు**

**భీమదేవరపల్లి, తెలంగాణ ముచ్చట్లు:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన పలు గ్రామాల ప్రజలు తమ ఊర్లకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వాట్సాప్ గ్రూపులు, స్టేటస్‌ల ద్వారా ఈ విషయంలో మినిస్టర్ పొన్నం ప్రభాకర్‌కు వినతులు పెడుతున్నారు.

హుజురాబాద్ నుంచి ముల్కనూర్, అక్కడి నుంచి కొత్తకొండ వరకు బస్సులు నడపాలని కోరుతున్నారు. ఈ మార్గంలో జీలుగుల, జగన్నాథపూర్, కొప్పూర్, భీమదేవరపల్లి, ముల్కనూర్ వంటి గ్రామాల ప్రజలు ప్రయాణించే అవకాశం ఉండగా, ప్రస్తుతం బస్సుల అందుబాటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పరిస్థితి బాగానే ఉన్నప్పటికీ బస్సులు లేక ప్రజలు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. పిల్లల్ని పాఠశాలలకు పంపించడంలో తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా కొత్తకొండ ఆలయానికి వెళ్లే వారికి భారీగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో, తమ గ్రామాల మీదుగా బస్సు నడిపించాలని, ప్రజల కష్టాలు అర్థం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని మినిస్టర్‌ను ప్రజలు కోరుతున్నారు.



# ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

**ఖమ్మం టిడిపి నేతలు**



**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావుగారి జయంతి ఈ నెల 28న ఘనంగా జరపాలని ఆ పార్టీ పార్లమెంట్ నాయకులు ఖమ్మం పార్టీ కేంద్ర కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు, ఈ నెల 27,28,29 తేదీల్లో కడపలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, అలాగే యువ మంత్రి లోకేష్ బాబు నేతృత్వంలో తెలుగు వారి పండగ మహానాడు ఘనంగా జరుపుకుంటున్నామని దానిలో భాగంగా ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని పట్టణాలు నియోజకవర్గ, మండల గ్రామాల్లో ఆ మహనీయుని జయంతి ని ఘనంగా జరపుకోవాలని వారు కార్యకర్తలను కోరారు. గ్రామ గ్రామాన వాడ వాడలా జెండా ఎగురవేసి ఆ మహనీయునికి ఘన నివాళులుఅర్పించాలని అలాగే తెలుగుదేశం అధినేత జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ బాబు చేస్తున్న అభివృద్ధి పార్టీ చేసిన చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర, జిల్లా మండల గ్రామ నాయకులు ఎక్కడి వారు అక్కడ ప్రతి గ్రామంలో ఉత్సవాలు జరపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో జిల్లా అడహక్ కమిటి సభ్యులు కొండబాల కరుణాకర్, లీగల్ సెల్ రాష్ట ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, మాజీ జిల్లా కమిటీ సభ్యులు నాగార్జున శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గడిపూడి వెంకటేశ్వరరావు, రాయల కోటేశ్వరరావు, కూసుమంచి మండలపార్టీ అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు, చింతకాని మండల పార్టీ ఉపాధ్యక్షులు నన్నకరామారావు, ఎస్వి రమణ, పాలడుగు క్రిష్ణప్రసాద్, చల్లగుండ్ల రమేష్, మునగపాటి సంపత్ కుమార్, మద్దినేని శ్రీనివాస్ రావు, రావూరి మల్లిఖార్జున్, పొలిమారి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన కార్మిక సంఘం

# ప్రతినిధులను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**



కార్మిక సమస్యలపై 26వ తేదీన ముఖ్యమంత్రిని కలుసుకుని వినతిపత్రం ఇవ్వాలని భావించిన బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ధరిపెల్లి చంద్రంను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కార్మిక సంఘాల నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించారు.

ఈ విషయమై బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రమశక్తి పురస్కారం పొందిన గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ — "సుమారు 50 మంది కార్మికులతో కలిసి ముఖ్యమంత్రిని కలవడానికి వచ్చాము. మేము శాంతియుతంగా వినతిపత్రం ఇవ్వదలచుకున్నా, పోలీసులు అడ్డుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు గృహనిర్బంధంలో ఉన్నా, మేము వెళ్లి వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేక కార్యదర్శికి అందించాము. మూడు రోజులలో ముఖ్యమంత్రిని కలవడానికి సమయం ఇస్తామని తెలిపారు" అని పేర్కొన్నారు.

**అన్యాయంగా మళ్లించిన కార్మిక నిధులు**

నిర్మాణ రంగం ద్వారా వసూలు చేస్తున్న శాతం నిధుల ద్వారా రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు జమవుతున్నా, గత పదేళ్లలో ఈ నిధులు ఇతర శాఖలకు మళ్లించడంతో అసంఘటిత కార్మికులు నష్టపోయారు. కార్మిక శాఖ పథకాల కోసం దరఖాస్తు చేసిన వారు ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. కొంతమంది దళారుల ద్వారా దరఖాస్తులు చేసినవారికి మాత్రమే లబ్ధి చేరిస్తూ, అసలు కార్మికులకు దక్కకుండా చేసింది.

**లేబర్ కార్డు లేక అసంఘటిత కార్మికులకు వంచన**

ఎండ, వాన లేని నిర్మాణాల్లో పని చేసే వారు ఇప్పటికీ కార్మిక సంక్షేమ మండలిలో నమోదు కాలేకపోతున్నారు. వారికి లేబర్ కార్డులు లేవు. కానీ వ్యాపారులు, దళారులు, పనికి సంబంధం లేని వారు మాత్రం కార్డులు పొందుతున్నారు. వారు అధికారుల అండదండలతో లబ్ధిని పొందుతున్న తీరు ఆవేదన కలిగిస్తోంది.

**సంక్షేమ బాధ్యతలు ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం దారుణం**

కార్మిక సంక్షేమ బాధ్యతలను ప్రభుత్వమే నేరుగా చేపట్టాల్సిన పరిస్థితిలో, ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం అసంఘటిత కార్మికుల హక్కులపై ఆఘాతంగా మారింది. నిబంధనల మేరకు వాస్తవ కార్మికులకే లబ్ధి చేరాల్సిందేనని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

**"వాస్తవ కార్మికుల జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత అధికారులదే"**

నిర్లక్ష్యం వదిలి కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వ యంత్రాంగం గమనించి నడిచే దారి వేయాలని కార్మిక సంఘం నేతలు అభిప్రాయపడ్డారు. "పేద కుటుంబాల జీవనాధారంగా నిలిచే విధంగా కార్మిక నిధులు ఉపయోగించాలి. అప్పుడే వేల సంఖ్యలో నిరాశ్రయంగా ఉన్న కార్మిక కుటుంబాల్లో ఆశ వెలుగుతుంది" అని స్పష్టం చేశారు.

## వీరన్న కామరతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని హసన్ పర్తి బీరన్న ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీరన్న కామరతి కళ్యాణ మహోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యేకు గొల్ల గొంగడి కప్పి హసన్ పర్తి గొల్ల కురుమలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న వీరన్న కామరతి బోనాల పండుగ లో పాల్గొని బోనమెత్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గుడికి వచ్చే రోడ్డుకు 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి త్వరలోనే రోడ్డు నిర్మాణం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,టిపిసిసి సభ్యుడు నమ్మిండ్ల శ్రీనివాస్,ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి,మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్,హనుమకొండ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్ కుమార్, వీసం సురేందర్ రెడ్డి,ఎల్ఐసి వెంకన్న, ఆరెల్లి వెంకటస్వామి,జన్ను రవీందర్, బస్కూరి శ్రీనివాస్,కనపర్తి రాజు, పోతరాజు ప్రభాకర్,పెద్దమ్మ నరసింహారావు,మేకల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక





# వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు**


**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:** ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు లోపు పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సూచించారు.

ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి, ఆసుపత్రి ప్రాంగణంలోని సమావేశ మందిరంలో కలెక్టర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఆసుపత్రిని త్వరగా అందుబాటులోకి తేవాలని సూచించారు.

ఈ ఆసుపత్రి దేశంలోనే అత్యధిక నిధులతో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య స్థాపనల్లో ఒకటిగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఆసుపత్రి ఉత్తర తెలంగాణకు తలమానికంగా నిలవనుందని వెల్లడించారు. సమీక్ష అనంతరం, నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఇప్పటివరకు పూర్తైన పనులను అధికారులు వివరించారు. ప్రాజెక్టు పథకాలు, భవన నమూనాలు పరిశీలించారు. హైదరాబాద్ నుంచి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రామకృష్ణారావును వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజాధినేత నాయిని రాజేందర్ రెడ్డి, కుడా అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు సత్య శారద, ప్రావీణ్య, మహానగర కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలతో స్వాగతం పలికారు.ఈ సమీక్షలో మెడికల్ హెల్త్ శాఖ నాయకుడు నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి విభాగం అధికారి రాజేశ్వర్ రెడ్డి, నాగేంద్ర, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, వరంగల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎంజీఎం ఆసుపత్రి నిర్వాహకుడు కిషోర్ పాల్గొన్నారు.

## ఆర్టీఐ చట్టం ప్రజల శస్త్రంగా మారాలి

**పెద్దమందడి మండల ఆర్టీఐ అధ్యక్షుడు నక్క కృష్ణ యాదవ్**



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పెద్దమందడిలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మండల ఆర్టీఐ అధ్యక్షుడు నక్క కృష్ణ యాదవ్ మాట్లాడారు.ప్రజాస్వామ్యంలో ఆర్టీఐ చట్టం ఒక శక్తివంతమైన ఆయుధంగా ఉండాలని, ప్రతి పౌరుడు దీన్ని వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.ప్రజల ప్రశ్నించే హక్కే ప్రజాస్వామ్యానికి ప్రాణం అని.ఆర్టీఐ ద్వారా ప్రజలు ప్రభుత్వ అధికారులను సమాధానం చెప్పే బాధ్యతతో ఉంచవచ్చు,అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు,ఖర్చులు,నియామకాలు,పథకాల అమలు వంటి ఎన్నో అంశాలపై సమాచారం అడిగే హక్కు ప్రతి పౌరునికీ ఉందన్నారు.ఆర్టీఐ దరఖాస్తు చేయవచ్చిన కొన్ని ముఖ్య అంశాలుగా ఆయన పేర్కొన్నవి.గ్రామ అభివృద్ధి పనుల ఖర్చులు, కాంట్రాక్టుల వివరాలు.ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారుల జాబితాలు.రేషన్,పింఛన్ లావాదేవీలు మరియు ఆలస్యం కారణాలు ఉద్యోగ నియామకాల ప్రక్రియ,ఎంపికైన అభ్యర్థుల వివరాలు. ఆరోగ్య కేంద్రాల్లో మందుల సరఫరా, వైద్య సిబ్బంది సమాచారం.ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు,విద్యార్థుల నమోదు వివరాలు భూముల రికార్డులు,పట్టాదారుల మార్పుల వివరాల పై ఆర్టీఐ వెయ్యొచ్చు అని తెలిపారు.ఆర్టిఐ దరఖాస్తు చేయాలంటే ₹10 ఫీజుతో సంబంధిత శాఖకి అర్జీ ఇవ్వవచ్చని తెలిపారు.బీపీఎల్ కార్డుదారులకు ఈ ఫీజు మినహాయింపు ఉంటుందన్నారు.తదుపరి చర్యలపై స్పష్టత:ఆర్టీఐ దరఖాస్తు చేసిన తర్వాత సంబంధిత అధికారుడు 30 రోజుల్లో సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని కృష్ణ యాదవ్ తెలిపారు. అయితే సమాధానం రాకపోతే పౌరులు ఇలా కొనసాగవచ్చని వివరించారు:ఫస్ట్ అప్పీల్ - పై స్థాయి అధికారికి అప్పీల్ దాఖలు చేయాలి. సెకండ్ అప్పీల్ - స్టేట్ లేదా సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ వద్ద రెండో స్థాయి అప్పీల్ వేయవచ్చు.శిక్షలు అధికారుల నిర్లక్ష్యం లేదా మోసపూరితంగా సమాచారం ఇవ్వకపోతే రోజుకు ₹250 చొప్పున జరిమానా, గరిష్టంగా ₹25,000 వరకు విధించవచ్చు.ఆర్టీఐ చట్టం ప్రభుత్వ అధికారులను జవాబుదారులుగా మార్చే సాధనంగా పనిచేస్తుంది.ప్రజలు దీనిని ధైర్యంగా,చట్టపరంగా వినియోగించాలి,అని ఆయన వివరించారు.



## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పేద బిడ్డలకు అన్యాయం

**బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోర్ వీలర్ వాహనాలు ఉన్నవారికి మరియు ప్రభుత్వ ఉద్యోగులకు
ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో బాత్రూంలో నివసిస్తున్న కుటుంబానికి ఇల్లు మంజూరు కాలేదని ఆరోపించారు.మరియు గుడిసెలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో పేద కుటుంబాలకు అవకాశము దక్కలేదని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ ప్రకటించిన నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి సోమవారం నాడు ఫిర్యాదు చేశారు . చిమనగుంటపల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తమ ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ కి ఫిర్యాదు చేసిన, ఎంపీడీవో కి ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన కోరారు. పేద ప్రజలకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గ్రామ నాయకులు చిన్నయ్య, జబ్బు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రలో ముగ్గురు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురు వ్యక్తులను ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర లోని విజయవాడలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో, కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన షేక్ సుభాని, వయసు 38 సం.రాలు అరెస్టు చేసి విచారించగా తను మరియు ఇంకో ఇద్దరు దాసరి సునీల్ కుమార్ వయస్సు 37 సం.రాలు మరియు సుదలగుంట్ల సాయిక్రిష్ణ వయసు 30 సం.రాలతో కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. అట్టి ముగ్గురిని ఎన్టీఆర్ జిల్లా లోని విజయవాడలో అరెస్ట్ చేసినట్లు, ముగ్గురు నిందుతులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ సిహెచ్ ఆర్ వి ఫణిందర్ ని, ఇన్స్పెక్టర్ యాసీన్ అలీ ని, ఎస్సైలు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి అభినందించారు.




## లింగ నిర్ధారణ పరీక్షలపై సమాచారం ఇవ్వేందుకు వాట్సప్ నంబర్ ఆవిష్కరణ

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:**

పుట్టబోయే శిశువు లింగ నిర్ధారణపై ఫిర్యాదు చేసేందుకు వాట్సప్ నంబర్‌ను ఏర్పాటు చేశారు. కుటుంబ సంక్షేమ శాఖ సూచనలతో, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తన కార్యాలయంలో ఈ నంబర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రావీణ్య మాట్లాడుతూ, పుట్టబోయే బిడ్డ ఆడమగ అని ముందే చెప్పడం, తెలుసుకోవడం చట్టవిరుద్ధమని, పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే, ఆడపిల్ల అన్నందుకే గర్భసంచులను తొలగించే చర్యలు చేపడితే కూడా చట్ట ప్రకారం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ తరహా కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలనుకునే వారు 6300030940 నంబరుకు వాట్సప్‌లో పంపించవచ్చునని పేర్కొన్నారు. అదనంగా, 104, 181, 1098, డయల్ 100 టోల్ ఫ్రీ నంబర్లకు లేదా pndtmtpcomplaintsdmhohnk@gmail అనే ఈమెయిల్‌కు ఫిర్యాదు చేయవచ్చని వివరించారు.uఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య, మహిళా శిశు సంక్షేమ అధికారి జయంతి, మాతా శిశు సంక్షేమ కార్యక్రమాధికారి మంజుల, మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సబ్ రిజిస్టర్



**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** లంచం తీసుకుంటూ ఏసీబీకి ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ పట్టుబడ్డారు. ఆమెను ఏసీబీ అధికారులు సోమవారం వలవేసి నేరుగా పట్టుకున్నారు. వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2వేల గజాలు తన కొడుకు పేరు మీద గిఫ్ట్ డీడ్ కోసం సబ్ రిజిస్టర్ అరుణ ను ఆశ్రయించగా 50 వేలు డిమాండ్ చేసింది. దీంతో గత్యంతరం లేక బాధితులు ఏసీబీ ని ఆశ్రయించారు. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు 30 వేల రూపాయలు లంచం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఈ మేరకు సోమవారం రిజిస్ట్రేషన్ చేసేందుకు డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా 30 వేల రూపాయలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి చేసి పట్టుకున్నారు. గత 9 నెలల క్రితమే సబ్ రిజిస్టర్ అరుణ వరంగల్ జిల్లా నుంచి బదిలీ పై రూరల్ కు వచ్చారు. ఈ దాడుల్లో ఏసీబీ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు నకిలీ విత్తనాలు అమ్మకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** జిల్లాలో రైతుకు నకిలి విత్తనాలు అమ్మకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఆదేశించారు. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాస్క్ స్పోర్ట్స్ కమిటీ జిల్లా స్థాయి సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రసంగిస్తూ వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున రైతులు విత్తనాలు నాటెందుకు సమాయతం అవుతుంటారని పొరపాటున నకిలీ విత్తనాల కొనుగోలు చేసే రైతులు తీవ్ర నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు.అందువల్ల జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాలు ప్యాకింగ్ చేయని లేబుల్ లేని విత్తనాలు అమ్మడానికి వీలు లేదు అని హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లాలో అన్ని విత్తనాలు అమ్మే షాపులు డీలర్ షాపులను తనిఖీ చేసి ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉంటే కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విత్తనాలు అమ్మిన. నకిలీ విత్తనాలు అమ్మిన సీడ్ యాక్ట్1966 సీడ్ కంట్రోల్ ఆర్డర్1983 ఈ.పీ యాక్ట్ 1986 కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్,డిఎస్పీ వెంకటేశ్వరరావు. ఎడిఏ చంద్ర శేఖర్. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్,మున్నా,సిఐలు స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## శవాలతో కూడా యుద్ధం చేస్తారా..?

- **శవాలు అప్పగించకుండా ఆనవాళ్లు, సాక్ష్యాలు తారుమారు చేసే కుట్ర..?**
- **సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, ఇతర తెలుగు రాష్ట్రాల నేతలు మే 21 నాడు జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెంది 6 రోజులైనా బంధువులకు వారి మృతదేహాలను అప్పగించక పోవడం కేంద్ర, రాష్ట్ర బీజేపీ, ఏపీ కూటమి ప్రభుత్వ ఫాసిస్టు దుర్మార్గానికి నిదర్శనమని, బీజేపీ, టీడీపీ సర్కార్లు చచ్చిన శవాలకు కూడా భయపడి, శవాలతో యుద్ధం చేస్తున్నాయని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు దుయ్యాబట్టారు.


సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా మృత దేహాలను బంధువులకు అప్పగించాలని, అంత్యక్రియలు గౌరవప్రదంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్బంధం, బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వారి మృతదేహాలను అప్పగించడానికి 6 రోజులుగా అలస్యం చేయడములో ఆనవాళ్లు, సాక్ష్యాలను కనిపించకుండా చేసే కుట్ర ఉందని ఆరోపించారు. ప్రభుత్వాల, పోలిసుల ఈ దుర్మార్గ వైఖరి చూస్తే పట్టుకువచ్చి కాల్చి చంపినట్లు వచ్చే వార్తలను విశ్వసించేలా ఉందని ఆరోపించారు. మధ్య భారతంలో నరమేధం సృష్టిస్తున్నారని, సరిహద్దులలో చేసే యుద్ధం దండకారణ్యంలో చేస్తున్నారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు విధానంలో భాగంగానే ఇది జరుగుతున్నదని అన్నారు. అక్కడ దొరికే 29 రకాల విలువైన ఖనిజాలా కోసం కార్పొరేట్ కంపెనీల లాభాల దాహం కోసం ఈ నరమేధం చేస్తూ, రక్త పిపాసులుగా మారారని ఆరోపించారు. ఇప్పటికైనా నరమేధం ఆపి, శాంతి చర్చలు జరపాలని, శవాలను బంధువులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని, నరమేధం ఆపాలని, ఎన్కౌంటర్ లపై, ఆదివాసుల మరణాలపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకుడు గోకినేపల్లి వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ.. మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్యని, ఇతర రాజకీయ, ప్రజాసంఘాల నేతలను జియానపేట పోనియకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిచారు. అలానే జిల్లాలో, రాష్ట్రంలో పోడు భూములకు ఇంకా అన్నింటికీ పట్టాలు ఇవ్వలేదని, అలానే వారికి అన్ని రకాల రుణాలు, సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, గండమళ్ళ రామయ్య, ఝాన్సీ, మలీదు నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు.



## ఈసెట్2025 లో మెరిసిన దరిపల్లి ఆణిముత్యాలు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** సామాన్య విద్యార్థులతో అసాధారణ ఫలితాలు. దరిపల్లి అనంత రాములు ఎన్.సి.సి పాలిటెక్నిక్ కళాశాల యందు ఫైనల్ ఇయర్ చదువుతున్న పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులు ఇంజనీరింగ్ లేటరల్ ఎంట్రీ లో జాయిన్ కావడానికి నిర్వహించిన ఎంట్రన్స్ ఎగ్జామ్ మైనింగ్ డిపార్ట్మెంట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన దరిపల్లి విద్యార్థిని విద్యార్థులు నిన్న ప్రకటించిన ఈసెట్ 2025 ఫలితాలలో మైనింగ్ డిపార్ట్మెంట్ నందు మామిడి డెంజిల్ 53 వ ర్యాంకు, షేక్ అమీర్ పాష 81 ర్యాంకు, మెట్టు ఆకాష్ 118 వ ర్యాంక్, బిగుళ్ల దీక్షిత్ 161 వ ర్యాంకు, జన్నే వినయ్ 227 ర్యాంకు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ డిపార్ట్మెంట్ నందు కొత్తపల్లి శ్యాంబాబు 1576 వ ర్యాంక్, దారెల్లి కావ్య శ్రీ 3490 ర్యాంకు సాధించినారు ఈ కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ కళాశాల నందు జాయిన్ అయినా ప్రతి విద్యార్థినీ విద్యార్థి యొక్క లక్ష్యంగా కాలేజీ పనిచేస్తుందని దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ మైనింగ్ స్టాఫ్ కరుణ కుమార్ సార్, ప్రసాద్ సార్, రవిచంద్ర సార్, స్టాఫ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## హన్మకొండ కలెక్టరేట్ ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యల పరిష్కారానికి కావలసిన వినతిపత్రాలను ప్రజలు ఈ సందర్భంగా సమర్పించారు. జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్లు వై. వి. గణేష్, మేన శ్రీను ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 113 వినతులు ప్రజలచే అందజేయబడినట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో అనేక శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
మంగళవారం - 27 - మే - 2025


# జీవ పరిణామ అధ్యయనం ద్వారా ప్రకృతిని ప్రజలను కాపాడుకుందాం

**సిపిఎం రాజకీయ విద్యా విభాగం నాయకులు పల్లా కొండలరావు**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** నిర్జీవం నుండి జీవం ఆవిర్భావం జరిగిందని, జీవ వైవిధ్యం, పదార్థ లక్షణాలను అధ్యయనం చేయడం ద్వారా సైన్స్ సమాజాన్ని నిర్మించాలని సిపిఎం జిల్లా రాజకీయ విద్యా విభాగం నాయకులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన 'నిర్జీవంజీవ పరిణామం' అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా పల్లా కొండలరావు మాట్లాడుతూ రష్యన్ శాస్త్రవేత్త ఎ.ఐ.ఒపారిన్ జీవోత్పత్తి గుట్టు విప్పాక సృష్టివాదులు, వారు సృష్టించిన దేవుళ్ళు, దేవుళ్ళు సృష్టించిన జీవుల కథల్లో సత్యం లేదని తేటతెల్లం అయిందన్నారు. ఆ తరువాత జరిగిన శాస్త్ర పరిశోధనలు నిర్జీవం నుండి జీవం ఆవిర్భావం గురించి ఒపారిన్ చెప్పిన శాస్త్రీయ విశ్లేషణలను బలపరిచాయన్నారు. కర్బన ఆధారిత సేంద్రీయ సమ్మేళనాల ద్వారా ప్రోటీన్లు, కొల్లాయిడ్ కణాలు , ఆ తర్వాత కో ఎసర్వేటివ్ కణాలు ద్వారా క్రమ



వికాస పరిణామం ద్వారా జీవం ఏర్పడి స్థిరపడిందన్నారు. జీవ పదార్థంలో కణం కీలకమైందన్నారు. కొన్ని లక్షల కణాలతో జీవుల శరీరంలో అవయవాలు ఏర్పడతాయన్నారు. ఈ అవయవాలన్నీ ఏక కాలంలో పరస్పర సమన్వయంతో అద్భుతంగా పని చేయడం ద్వారా జీవుల మనుగడ కొనసాగుతోందన్నారు. ప్రకృతి, పరిసరాలనుండి ఆహార సేకరణ, ఎదుగుదల, పునరుత్పత్తి, స్పందన, శ్వాస, చైతన్యం కలిగి ఉండడం అనేవి జీవుల ప్రత్యేకతను తెలియజేస్తుందనీ, ఈ లక్షణాలు నిర్జీవులలో ఉండవన్నారు. నిర్జీవులలో భౌతిక, రసాయనిక చర్యలు మాత్రమే ఉంటాయి తప్ప జీవచర్యలుండవన్నారు. పదార్థ లక్షణాలను, ధర్మాలను ఆధారం చేసుకుని మనిషి పరికల్పనలతో జరిపే వస్తూత్పత్తి సందర్భంగా ప్రకృతికీ, ప్రజలకు హాని జరగకుండా చూసుకోవాలన్నారు. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో సైన్స్ ద్వారా ప్రకృతికీ, పర్యావరణానికి జరుగుతున్న హానిని నివారించాలంటే సామ్యవాద వ్యవస్థ రావాలని, ప్రజలకోసం, ప్రకృతిని కాపాడుకోవడం కోసం సైన్స్ ఆవిష్కరణలు జరగాలని కోరారు. తొలుత కరెంట్ అఫైర్స్ ను యు.టి.ఎఫ్ నాయకులు గుగులోత్ రామకృష్ణ బోధించారు. ఈ సెమినార్ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, జొన్నలగడ్డ సునీత, కూచిపూడి మురళి, తుళ్లూరి రమేష్, దొండపాటి సత్యనారాయణ, నోముల పుల్లయ్య, పిల్లలమర్రి వెంకట అప్పారావు, చలమల హరికిషన్ రావు, గద్దె రామారావు, బూర్గుల అప్పాచారి, కుక్కల కోటేశ్వరరావు, చేపూరి వెంకటేశ్వర్లు, బోయినపల్లి వీరబాబు, కిలారు అఖిల, ఎరగాని కృష్ణవేణి, చలమల అజయ్ కుమార్, కంసాని సూర్య ప్రకాష్ రావు, ఎం సాయి కుమార్, ఆర్ వీరేంద్రనాథ్, బొప్పాల రమేష్, కొమ్మినేని పురుషోత్తం, ఎస్కోగు బాబు, కే నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



## దయ్యాల కుటుంబమనే తెలంగాణ ప్రజలు తరిమికొట్టారు

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** కెసిఆర్ కుటుంబం దయ్యాల కుటుంబమేననీ అలాంటి కుటుంబం తెలంగాణ రాష్ట్ర ప్రజలను పాలించేందుకు అర్హత లేదని తరిమికొట్టారని ఈ విషయాన్ని కవిత ఆలస్యంగా తెలుసుకున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం అచ్చంపేట, కల్వకుర్తి తలకొండపల్లి మండలం ఖానాపురం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో భాగంగా నిర్వహించిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన ప్రారంభం కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.నేడు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలన కొనసాగించిన కేసీఆర్ కుటుంబం మరో హైడ్రామాలకు తెరలేపిందనీ..కెసిఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయంటూ కెసిఆర్ పార్టీ శ్రేణులను పట్టించుకోవడంలేదంటూ డైవర్ట్ పాలిటిక్స్ కు తెర లేపారని ఆయన విమర్శించారు.తెలంగాణ ప్రజలు మీది దయ్యాల పాలన అని తెలుసుకొనే... ఓడించి ఇంటికి పంపించారని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతి మండలానికి నూతన విద్యుత్ ఉప కేంద్రాలు మంజూరు అవుతున్నాయని కుటుంబాలలో తగాదాలు పెట్టిన ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపి, నేడు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారని దాంతో భూ సమస్యలున్న ప్రతి ఒక్కరికి సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నిరుపేదలైన విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ల నిర్మాణాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ , దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,వంశీ చందర్ రెడ్డి ,వెన్నెల అక్క,డిసిసిబి అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఓబేదుల్ల కోత్వాల్ ,నాయకులు పార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బాధితునికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్న వాకింగ్ క్లబ్ సభ్యులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామ వాకింగ్ క్లబ్ సభ్యుల్లో ఒకరైన వాకిటి శ్రీను అనారోగ్య బాధపడుతున్నాడు. వాకిటి శ్రీను ను తోటి వాకింగ్ క్లబ్ సభ్యులు సోమవారం పరామర్శించి మనోధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పడం జరిగింది. బాధితునికి అండగా నిలిచి 5000/ రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. శ్రీను వాకింగ్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్,చిన్న మోగులయ్య,వెంకటేష్ యాదవ్,పెద్ద మోగులయ్య,శేరిమేది రవి,మేకల రాములు,బాల కృష్ణా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దరిపల్లి అనంత రాములు నాలుగవ వర్ధంతి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** దరిపల్లి అనంత రాములు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, ఖమ్మం ఫౌండర్ చైర్మన్ స్వర్గీయ దరిపల్లి అనంత రాములు నాలుగో వర్ధంతి సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ పూలమాల వేసి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాల యందు అందిస్తున్న కార్పొరేట్ విద్యలో భాగంగా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఫీజులో రాయితీ లేదా ఒంటరి కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్య అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలకి విచ్చేసిన కొత్తగూడెం గవర్నమెంట్ పాలిటెక్నిక్ మైనింగ్ డిపార్ట్మెంట్ హెచ్వోడి కరుణ కుమార్ సార్, మైనింగ్ స్టాఫ్ ప్రసాద్ సార్, రవిచంద్ర, డేర్ ఆన్లైన్ ఎగ్జామ్స్ విద్యాసాగర్, శివరాజ్, శ్రీనాథ్, కళాశాల సిబ్బంది శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర నాయకులు కానుగుల రాధాకృష్ణ, జిల్లా ప్రెసిడెంట్ తిగుళ్ల రమణ, ఖమ్మం జిల్లా నాయకులు వెంకటేష్, సర్వేశ్వరరావు హనుమంతరావు, రాజు, శ్రీనివాస్, ప్రసాద్, లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు రిటైర్డ్ కమాండెంట్ సుబ్బారావు, కళాశాల సిబ్బంది ప్రసన్న, సంజన, సుజాత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని స్వర్గీయ దరిపల్లి అనంత రాములు గారి నాలుగవ వర్ధంతి నందు పుష్పాంజలి సమర్పించి ఘనంగా నిర్వహించారు.



## జీవితంలో తప్పులను సరిదిద్దుకొని సమాజానికి మేలు చేయాలి

**రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణిచివేస్తాం**
**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** జీవితంలో తప్పులను సరిదిద్దుకొని సమాజానికి మేలు చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. రౌడీయిజం ఎక్కువ పదంతో అణచివేస్తామని హెచ్చరించారు. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దసంతో రౌడీయిజం చేస్తూ డబ్బులు వసూలు చేయడం,పదే పదే దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్న రౌడీలను,దొంగలలు ,సమాజంలో మంచి నడవడికతో జీవిస్తూ అందరి ఆదరణ గౌరవాన్ని పొందాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో సోమవారం జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలోని నేర చరిత్ర కలిగిన 85 మంది రౌడీషీటర్లు మరియు 75 మంది సస్పెక్ట్ షీటర్లతో జిల్లా ఎస్పీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని మంచి నడవడికతో బ్రతకాలని పలు సూచనలు చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ..శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సాధారణ ప్రజా జీవనానికి ఇబ్బంది సృష్టిస్తే అలాంటి వారిపై, శ రౌడీ షీట్లు సస్పెక్ట్ షీట్లు పోలీస్టేషన్లో రికార్డుల్లో నేరచరిత్రను తెరుస్తామని, అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పరిధిలో సత్ప్రవర్తన కలిగి ప్రశాంవంతమైన జీవితంతో పాటు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలపాలలో పాల్గొనకుండా సాధారణ జీవితాన్ని గడుపుతున్న వివిధ పోలీస్టేషన్లలో నేరచరిత కలిగిన రౌడీ షీటర్లను, సస్పెక్ట్ షీటర్లను గుర్తించి వారిపై పోలీసుఅధికారులు కసరత్తు చేసి పోలీసు రికార్డులలో నేరచరిత్రను తొలగించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. భవిష్యత్తులో నేర చరిత్ర ఉన్నా వ్యక్తులు ఎలాంటి నేరాలకు పాల్పడకుండాతమ కుటుంబ సభ్యులతో ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు . అలాగే ఏదైనా ,ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని అన్నారు ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ సీఐ, రవిపాల్,సీసీఎస్ ఎస్సై,జయన్న,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం, మేడా మోహన్ రావు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం కార్పొరేషన్ మామిళ్లగూడెం వెంకటేశ్వరనగర్ వాస్తవ్యులు, ఓ ప్రముఖ దిన పత్రిక లో టౌన్ రిపోర్టర్ గా పని చేస్తున్న సాయిరాం సతీమణి ఆదివారం రాత్రి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇట్టి విషయం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సాయి సతీమణి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చండ్రుగొండ మండలం బిఆర్ఎస్ నాయకులు మేడ మోహన్ రావు మేనల్లుడు, గుర్రంగూడెం గ్రామ పంచాయతీ వాస్తవ్యులు గోదా చక్రధర్



భార్య ఊహ మృతి చెందిన విషయం తెలిసిన నామ, మోహన్ రావు తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఊహ ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ ఆమె మృతి పట్ల నామ సంతాపం తెలిపారు



## జీవితంలో తప్పులను సరిదిద్దుకొని సమాజానికి మేలు చేయాలి

- **గురుకుల సెక్రెటరీగా అలుగు వర్షిణీ అన్ఫిట్**
- **జిల్లా ఆడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదుచేసిన పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** పేద విద్యార్థులకు ఉచిత వసతి, విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గురుకుల విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తూ ఎస్సీ ఇంటర్ గురుకుల కళాశాలలను తొలగించడం, అదేవిధంగా గత 12 ఏండ్లుగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను నిర్ధాక్షణ్యంగా తొలగించడం దుర్మార్గమని గురుకుల సెక్రెటరీగా అలుగు వర్షిణీ అన్ ఫిట్ అని తక్షణమే గురుకుల సెక్రటరీగా తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత(పిడిఎస్యు) తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ విద్య, కాంట్రాక్ట్ ఉద్యోగులను తిరిగి కొనసాగించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్, లక్ష్మణ్ లు మాట్లాడుతూ..ఈ గురుకులాల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే ఎస్సీ గురుకులాల్లో చదువుకుంటున్నారని ఆలాంటి విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేయడం సమంజసం కాదన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు అన్యాయం చేయలేదరన్నారు. ముగ్గురు మంత్రులున్నటువంటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం కేంద్రంగా ఉన్నటువంటి ఇంటర్ గురుకులాలను, రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించడం దారుణమని మంత్రులు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన 12 ఎస్సీ గురుకులాల్లో విద్యను కొనసాగించాలని, తొలగించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను విదుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు సందీప్ ప్రసాద్, పేరాల వెంకటేష్, అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేటలో జర్నలిస్ట్ రాజేందర్ మృతి

**కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు:**

కాజీపేటలో పనిచేస్తున్న వీడియో జర్నలిస్ట్ దువ్వ రాజేందర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి స్థానిక ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.
అతని మృతి పట్ల పలువురు సంతాపాని వ్యక్తపరిచారు



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఇలా చేసి చూడండి.. చర్మం మృదువుగా ఉంటుంది..!



వేసవి రాగానే అధిక ఉష్ణోగ్రతలు, చెమట, పొడి గాలి కారణంగా చర్మంపై చాలా సమస్యలు వస్తాయి. ముఖ్యంగా వేడి వల్ల ఏర్పడే కురుపులు తరచూ కనిపించే సమస్యల్లో ఒకటి. ఇవి ముఖం, మెడ, భుజాలు వంటి భాగాల్లో ఏర్పడతాయి. అయితే వాటిని నివారించేందుకు ఇంట్లోనే కొన్ని చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. పైగా చర్మాన్ని రక్షించడంలో కూడా సహాయపడుతాయి. పసుపు చర్మానికి సహజ రక్షణ కలిగించే ఒక ఔషధ మూలిక. ఇందులో యాంటీ సెప్టిక్ లక్షణాలు ఉండటం వల్ల చర్మంపై ఉన్న సూక్ష్మజీవులను తొలగించడంలో ఉపయోగపడుతుంది. కొబ్బరి నూనెతో కలిపి పేస్టు చేసి నొప్పి ఉన్న చోట రాస్తే చర్మాన్ని చల్లబరుస్తుంది. ఇది వేడి వల్ల ఏర్పడిన వాపును తగ్గించి కురుపులు తగ్గిపోవడానికి సహాయపడుతుంది. తులసి ఆకులు ప్రకృతి లోనే శుద్ధి లక్షణాలు కలిగినవిగా పేరుగాంచాయి. తాజా ఆకులను తీసుకొని మెత్తగా నూరి ముద్ద చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని కురుపుల మీద రాస్తే బ్యాక్టీరియా వ్యాప్తి తగ్గిపోతుంది. తులసిలోని ఔషధ గుణాలు చర్మానికి ఉపశమనం కలిగించి త్వరగా మానిపించేందుకు తోడ్పడతాయి. వేడి తగ్గించేందుకు చల్లటి నీరు మంచి మార్గం. శుభ్రమైన కాటన్ బట్టను చల్లని నీటిలో ముంచి కురుపులపై మెల్లగా పెడుతూ ఉండండి. ఇలా చేయడం వల్ల వేడి తగ్గుతుంది. ఇదే విధంగా ఐస్ క్యూబ్ లను కూడా ఒక బట్టలో పెట్టి చర్మంపై పెట్టవచ్చు. ఇది చర్మాన్ని చల్లబరచి, చిరాకును తగ్గిస్తుంది. ఉల్లిపాయల్లో ఉండే నూనె పదార్థాలు సహజ ఆమ్లగుణాలు చర్మాన్ని తేమగా ఉంచుతాయి. చిన్న ముక్కలుగా కట్ చేసిన ఉల్లిపాయను కురుపులపై ఉంచితే వేడి తగ్గుతుంది. ఈ పద్ధతి చర్మానికి చల్లదనాన్ని ఇచ్చి వాపును శాంతింపజేస్తుంది. కీర రసం సహజంగా చల్లదనం కలిగిస్తుంది. తురిమిన కీరదోస నుంచి రసం తీసుకొని కురుపులపై రాస్తే చర్మానికి హైడ్రేషన్ లభిస్తుంది. ఇది కేవలం వేడి కురుపులకే కాకుండా మెలనిన్ స్థాయిని కూడా నియంత్రిస్తుంది. ముఖ్యంగా వేసవిలో ఇది ఎంతో ఉపయోగకరం. తేనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ యాంటీ సెప్టిక్ గుణాలు ఉండటం వల్ల చర్మానికి మంచి రక్షణ కలుగుతుంది. వేడి వల్ల ఏర్పడిన కురుపులపై తేనెను రాస్తే చర్మానికి తేమ అందుతుంది. అలాగే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కలుగుతుంది. వేపాకు పూర్వకాలం నుంచే ఔషధంగా ఉపయోగించబడుతోంది. కొన్ని తాజా వేపాకులను నూరి వచ్చిన పేస్టును వేడి కురుపులపై రాయాలి. ఈ మిశ్రమం చర్మంపై సూక్ష్మజీవులను తగ్గించి ముక్కు, చేతులు, మెడ వంటి భాగాల్లోని కురుపులను మానిపిస్తుంది.ఐస్ క్యూబ్ లను నెమ్మదిగా కురుపుల ప్రాంతాల్లో రుద్దితే వేడి వల్ల ఏర్పడే దురద, వాపు తగ్గిపోతుంది. చర్మానికి చల్లదనం ఇచ్చే ఈ పద్ధతి వేడి కారణంగా ఏర్పడే ఇతర సమస్యలకూ ఉపయోగపడుతుంది. వేడి కురుపులు మామూలువే అయినప్పటికీ.. వాటిని నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు దారి తీసే అవకాశం ఉంది. అందుకే ఇంట్లో అందుబాటులో ఉండే సహజ పదార్థాలతో సులభమైన చికిత్సలు తీసుకోవడం ద్వారా ఈ సమస్యను దూరం చేయొచ్చు. ప్రతి రోజు కొద్ది నిమిషాల పాటు ఈ చిట్కాలను పాటిస్తే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

# ఒత్తైన జుట్టు కోసం బెండకాయ నీళ్లు..



మార్కెట్లో మనకు అనేక రకాల కూరగాయలు కనిపిస్తాయి. కొందరు కొన్ని కొన్ని కూరగాయలను ఇష్టంగా తింటూ ఉంటారు. కానీ, అన్ని కూరగాయల్లోకెల్లా బెండకాయను ప్రతి ఒక్కరూ ఇష్టంగా తింటారు. ఈ బెండకాయతో రకరకాల వంటకాలు తయారు చేస్తుంటారు. బెండకాయ కేవలం రుచికి మాత్రమే కాదు.. బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు కలిగిఉందని నిపుణులు చెబుతున్నారు. బెండకాయలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బెండకాయను ఫ్రై, కూర, పులుసుగా తీసుకుంటుంటారు. కానీ, బెండకాయలతో నీళ్లను తయారు చేసి తాగుతారని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసా? బరువు తగ్గాలనుకునే వారు బెండకాయ నీటిని తాగితే చాలా ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బెండకాయలలో ఫైబర్‌తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. బెండకాయలోని ఈ పోషకాలు బరువు తగ్గేందుకు సహాయపడతాయి. బెండకాయలో ఉండే మ్యూకిలేజ్ అనే పదార్థం జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. ఇది సహజమైన మార్గంగా జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి ఉపయోగపడుతుంది. బెండకాయ నీరు వెంట్రుకలకు మంచి బలాన్నిస్తుది. అన్నిటికన్నా ముఖ్యంగా బెండకాయ నీళ్లు..జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. తల తేమగా ఉండేలా చేస్తుంది, చుండ్రు లాంటి వాటిని కూడా తగ్గిస్తుంది. ఇది తరచుగా వాడటం వల్ల..జుట్టు నల్లగా, మృదువుగా మారుతుంది. 5 బెండకాయలను ముక్కలుగా కట్ చేసి రాత్రంతా నీటిలో ఉంచాలి. ఉదయాన్నే ఆ నీటిని తలపై రాసి 20 నిమిషాల తర్వాత తల కడగాలి. బెండకాయ నీరు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచుతుంది. అలాగే ఇందులోని విటమిన్‌సి, యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి.


# పాలకూర తింటే శరీరంలో కలిగే మార్పులు..



సంపూర్ణ ఆరోగ్యానికి ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలతో పాటు ఆకుకూరలు కూడా అతి ముఖ్యమైనవి. అయితే, ఆకుకూరల్లో ప్రసిద్ధి చెందినది పాలకూర. ఆకుపచ్చని రంగుతోనే ఆకర్షణీయంగా కనిపించే ఈ ఆకుకూర పోషకాల గని అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. తరచూ పాలకూరను ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల మీరు ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారని నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా 20 రోజుల పాటు పాలకూర తింటే ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు. పాలకూరలో విటమిన్ ఏతో పాటు విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ బి 9 పుష్కలంగా లభిస్తాయి. ఇవే కాకుండా ఇందులో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. పాలకూరలో శరీరానికి అవసరమైన ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలు లభిస్తాయి. ఇవి అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. ముఖ్యంగా పాలకూరలో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలను శక్తివంతంగా తయారు చేసేందుకు క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. పాలకూరలో ఉంటే పాలకూరలో లుటిన్, జియాక్సంతిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు కంటిని శక్తివంతంగా తయారుచేస్తాయి. ముఖ్యంగా పాలకూరని 20 రోజుల పాటు అల్పాహారంలో భాగంగా చేర్చుకుంటే విశేషమైన ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. పాలకూరను ఇలా తినడం వల్ల రక్తహీనత సమస్య కూడా సులభంగా తగ్గిపోతుంది. హిమోగ్లోబిన్ కూడా పుష్కలంగా పెరుగుతుంది. కొంతమందిలో పాలకూర తినడం వల్ల జీర్ణ క్రియ కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో ఇలా 20 రోజుల పాటు పాలకూర తినడం వల్ల శరీర బరువును కూడా సులభంగా నియంత్రించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. ప్రతిరోజు అల్పాహారం పాలకూర చేర్చుకొని వారు.. ఒక రోజుకు బదులు మరొక రోజు కూడా చేర్చుకోవచ్చు.



# పిగ్మెంటేషన్ పోవాలంటే ఇవి తినండి..!



చర్మంపై కనిపించే మచ్చలు, డార్క్ స్పాట్లు, అన్ ఈవెన్ టోన్ వంటి సమస్యలు చాలా మందిని వేధిస్తున్నాయి. ఇవి పిగ్మెంటేషన్ కారణంగా ఏర్పడతాయి. ముఖ్యంగా ధూళి, సూర్యకాంతి, ఒత్తిడి, హార్మోన్ మార్పులు వంటి కారణాల వల్ల చర్మం రంగు మారుతుంది. అయితే రోజూ తీసుకునే ఆహారంతో ఈ సమస్యను సహజంగా తగ్గించుకోవచ్చు. బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ, రాస్ప్‌బెర్రీ వంటి పండ్లు చిన్నవైనా.. అందులో పోషకాలు మాత్రం అద్భుతంగా ఉంటాయి. వీటిలో విటమిన్ జ పుష్కలంగా ఉండటంతో పాటు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని లోపల నుంచి బాగు చేయడంలో సహాయపడతాయి. రెగ్యులర్ గా ఈ బెర్రీస్ తీసుకుంటే.. చర్మంపై ఏర్పడే మచ్చలు, డార్క్ టోన్ క్రమంగా తగ్గుతాయి. పాలకూర, చుక్కకూర, మెంతికూర లాంటి ఆకుకూరల్లో విటమిన్ A, జ, జు ఎక్కువగా ఉంటాయి. ఇవి కేవలం ఆరోగ్యానికే కాదు.. చర్మాన్ని కూడా మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర వహిస్తాయి. రోజూ ఆకుకూరలు తింటే చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీని ద్వారా పిగ్మెంటేషన్ సమస్య సహజంగా తగ్గే అవకాశం ఉంటుంది. నిమ్మకాయ, నారింజ, ద్రాక్ష వంటి పండ్లలో ఉండే విటమిన్ జ చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చేందుకు సహాయపడుతుంది. ఈ పండ్లను క్రమం తప్పకుండా తీసుకుంటే చర్మాన్ని బలపరచడమే కాదు.. పిగ్మెంటేషన్ తగ్గించడంలోనూ సహకరిస్తాయి. టమాటాలో లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది సూర్యకాంతి వల్ల చర్మానికి కలిగే హానిని తగ్గించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. రోజూ టమాటాలు తినడం లేదా జ్యూస్ రూపంలో తీసుకోవడం వల్ల చర్మంపై నిగారింపు పెరుగుతుంది. బాదం, వాల్ నట్ వంటి డ్రైఫ్రూట్స్ లో విటమిన్ జు అధికంగా లభిస్తుంది. ఇది చర్మానికి తేమను అందిస్తూ.. మృదుత్వాన్ని ఇస్తుంది. ఇందులోని ఒమేగా 3 కొవ్వులు చర్మాన్ని లోపల నుంచి ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిని రోజూ కొద్దిగా తింటే పిగ్మెంటేషన్ సమస్య నెమ్మదిగా తగ్గుతుంది. సాల్మన్, మాకెరెల్, సార్డిన్స్ లాంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ కణాల్లో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంచుతాయి. ఇవి క్రమం తప్పకుండా ఆహారంలో భాగమైతే చర్మ ఆరోగ్యం మెరుగవుతుంది.అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ జు, విటమిన్ జ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ కణాల రీపేర్ కు అవసరమైనవి. అవకాడో తినడం ద్వారా చర్మం తేమను నిలుపుకుంటుంది. అదే సమయంలో పిగ్మెంటేషన్ తగ్గే అవకాశమూ ఉంది.గ్రీన్ టీలో కెటచిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ అనే హానికరమైన మూలకాల ప్రభావాన్ని తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతిరోజూ ఒక గ్లాస్ గ్రీన్ టీ తాగడం వల్ల చర్మం మెరుస్తుంది. మచ్చలు తగ్గుతాయి.స్వీట్ పొటాటోలో బీటా కెరోటిన్ అనే పదార్థం అధికంగా ఉంటుంది.

# ఉల్లి ఆకులలోని ఆరోగ్య రహస్యం..!

ఉల్లి ఆకులను క్రమంగా తీసుకోవటం వల్ల చర్మాన్ని బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ నుండి కాపాడుతాయి. జిడ్డు సమస్య కూడా తగ్గుతుంది. సెబమ్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అధిక యూరిక్ యాసిడ్ ఇటీవలి కాలంలో ఒక సాధారణ పరిస్థితి. కొన్నిసార్లు అది పెరిగితే ఇంటి నివారణలు లేదా చికిత్స అవసరం కావచ్చు. ఆకు కూరలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఈ విషయం మనందరికీ తెలిసిందే. అలాంటి ఆకు కూరల్లో ఉల్లి ఆకు కూడా ఒకటి. అవును ఉల్లిపాయలే కాదు ఉల్లి ఆకులను కూడా ఆహారంగా తీసుకోవచ్చు. వీటితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఉల్లి ఆకుల్లో ఫినోలిక్ ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్లు, సల్ఫర్ వంటి సమ్మేళనాలు కనిపిస్తాయి. ఇవి మీ చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి కాపాడతాయని స్పష్టం చేశారు. ఉల్లి ఆకుల్లో విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. వీటిలోని పోషకాలు మరింత యవ్వనంగా కనిపించడానికి దోహదం చేస్తాయి. ఉల్లి ఆకులకు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. వీటిలోని సల్ఫర్ సమ్మేళనాలు చర్మానికి ఉపశమనం కలిగించటం లేదా చికాకును తగ్గించడంలో సహాయపడుతాయి. ఉల్లి ఆకులను క్రమంగా తీసుకుంటే మొటిమలు, తామర, సోరియాసిస్‌తో వంటి సమస్యలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. ఉల్లిపాయలు చర్మంలో తేమను పెంచడంలో సహాయపడతాయి. పొడిబారడాన్ని తగ్గించడానికి తోడ్పడుతాయి. ఉల్లి ఆకులను క్రమంగా తీసుకోవటం వల్ల చర్మాన్ని బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ నుండి కాపాడుతాయి. జిడ్డు సమస్య కూడా తగ్గుతుంది. సెబమ్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అధిక యూరిక్ యాసిడ్ ఇటీవలి కాలంలో ఒక సాధారణ పరిస్థితి. కొన్నిసార్లు అది పెరిగితే ఇంటి నివారణలు లేదా చికిత్స అవసరం కావచ్చు.

# వెల్లుల్లిని వీటితో కలిపి అస్సలు తినకండి..

వెల్లుల్లిని ఆహార రుచిని పెంచడానికి మాత్రమే కాకుండా ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. వెల్లుల్లి తినడం ద్వారా అనేక రకాల వ్యాధులు నయమవుతాయి. కానీ వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి అస్సలు తినకూడదు. వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమని.. ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లిని ఆహార రుచిని పెంచడానికి మాత్రమే కాకుండా ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. వెల్లుల్లి తినడం ద్వారా అనేక రకాల వ్యాధులు నయమవుతాయి. కానీ వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి అస్సలు తినకూడదు. వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమని.. ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి వెల్లుల్లిని పోషకాల నిధిగా పిలుస్తారు.. ఇది చాలా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తూ.. ఆరోగ్యాన్ని పలు సమస్యల నుంచి కాపాడుతుంది. అంతేకాకుండా.. ఖాళీ కడుపుతో వెల్లుల్లి నమిలి తినడం వల్ల అపారమైన ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొంటున్నారు. అయితే.. వెల్లుల్లిని ఏ పదార్థాలతో కలిపి తినకూడదు.. నిపుణులు ఏం చెబుతున్నారు..? అనే వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం.. రక్తాన్ని పలుచబరిచే మందులు: వైద్య నిపుణుల ప్రకారం.. మీరు రక్తం పలుచబడే మందులు తీసుకుంటుంటే, వెల్లుల్లి తినకూడదు. ఎందుకంటే వెల్లుల్లి మరియు మందులు తీసుకోవడం వల్ల సమస్య పెరుగుతుంది. మద్యంతో తీసుకోకూడదు: వెల్లుల్లిని ఆల్కహాల్ తీసుకునే ముందు లేదా తర్వాత అస్సలు తినకూడదు. వెల్లుల్లి తినడం వల్ల కాలేయంపై చెడు ప్రభావం పడుతుంది. వెల్లుల్లి - ఆల్కహాల్‌లో ఉండే సమ్మేళనాలు కాలేయం, జీర్ణక్రియను దెబ్బతీస్తాయి. వెల్లుల్లి, ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, మంట, యాసిడ్ రిఫ్లక్స్ వస్తాయి. గ్రీన్ టీ తో వెల్లుల్లిని తీసుకోకూడదు: వెల్లుల్లిని గ్రీన్ టీ తాగడానికి ముందు లేదా తర్వాత కొంతసేపటి వరకు తినకూడదు. గ్రీన్ టీ - వెల్లుల్లి రెండూ ఆరోగ్యానికి మేలు చేస్తాయి కానీ వాటిని కలిపి తినడం వల్ల మీకు హాని కలుగుతుంది. గ్రీన్ టీలో కెఫిన్ ఉంటుంది. కాబట్టి వెల్లుల్లి తినడం వల్ల కడుపు మంట, ఆమ్లత్వానికి దారి తీస్తుంది..



# కౌలు రైతులపై శీతకన్ను

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతులు (%ఖీaతీ ఎవతీం%) తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. భూమిపై కౌలు హక్కులు లేకపోవటం వలన ప్రభుత్వ పథకాలకు, పంట నష్ట పరిహారాలకు, సంస్థాగత రుణాలకు దూరమవుతున్నారు. ముఖ్యంగా కౌలు భూమిని పొందటం భూకామందుల ఇష్టాలపై ఆధారపడవలసి వస్తున్నది. భారతదేశం వ్యవసాయిక దేశమని, వ్యవసాయం దేశానికి ఆయువు పట్టని పాలక పార్టీలతోపాటు ప్రతిపక్ష పార్టీలు నిత్యం జపించే మాటలుగా ఉన్నాయి. నేటికీ అత్యధిక ప్రజలకు జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగం పరిస్థితి, వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతులు, పేద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం ఎడల పాలక పార్టీలు అనుసరిస్తున్న విధానాలు నేడు దేశంలో, రాష్ట్రంలో చర్చించాల్సిన అంశంగా ఉంది. వ్యవసాయానికి సేద్యపు భూమి పునాదిగా ఉంది. ఆ భూమి సేద్యం చేసే వారి వద్ద ఉందా లేక సేద్యం చేయని వారి వద్ద బందీగా ఉందా అన్నదే కీలక అంశం. ఈ అంశమే వ్యవసాయ రంగం స్వరూపాన్ని తెలియచేస్తుంది. అధికార మార్పిడి జరిగి 77 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత కూడా భూసంబందాల్లో మౌలిక మార్పులు జరగలేదు. భూసంస్కరణ చట్టాలు పేదలకు భూములు పంచడంలో విఫలమై అలంకార ప్రాయంగానే ఉన్నాయి. సేద్యం చేసి పంటలు పండిరచే కౌలురైతుల, పేదరైతులకు సాగు భూమి లేదు. సేద్యం చేయని భూకామందుల వద్ద భూమి కేంద్రీకరణ జరిగింది. ఫలితంగా సేద్యం పై మక్కువ ఉన్న పేదలు భూకామందుల వద్ద భూమిని కౌలుకి తీసుకుని కౌలు దారులుగాను మరి కొందరు కూలీలుగా మారి భూకామందుల దోపిడీకి గురవుతున్నారు.



అధికార మార్పిడి జరిగిన ప్రారంభంలో గ్రామీణ జనాభాలో 35% కౌలు రైతులే. కౌలుదారుకి సాగుదారుగా గుర్తింపు లేని పరిస్థితుల్లో దేశంలోని అనేక రాష్ట్రాల్లో హక్కుల కోసం, సేద్యపు భూమి కోసం కౌలు రైతులు, గ్రామీణ పేదలు ఆందోళనా పోరాటాలు చేశారు. ఈ పోరాటాలు కొన్ని ప్రాంతాల్లో మిలిటెంట్ రూపం తీసుకున్నాయి. వాటిల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అతి ముఖ్యమైనది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కౌలుదారీ సంస్కరణలు, భూసంస్కరణలు చేపట్టక తప్పలేదు. కేంద్ర ప్రభుత్వ కౌలుదారీ సంస్కరణల్లో భాగంగా 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం చేయబడిరది. ఈ చట్టానికి ముందు వరుసగా ఆరు సంవత్సరాలు కౌలుదారులుగా ఉన్న వారిని రక్షిత కౌలుదారులుగా గుర్తించి వారికి భూమిపై హక్కులు కల్పించారు. సేద్యపు అవసరాల కోసం భూమిని తనకా పెట్టే హక్కు కూడా చట్టం కల్పించింది. నిబంధనల ప్రకారం కౌలు చెల్లించినంత కాలం కౌలుదారుగా కొనసాగుతాడు. కౌలు దారుకి కల్పించిన హక్కులతోపాటు భూయజమాని సొంత సేద్యం చేసుకునే హక్కు చట్టం కల్పించబడిరది. దీన్ని ఉపయోగించుకుని భూకామందులు సొంత సేద్యం పేరుతో భూమి నుంచి కౌలుదారులను తొలగించారు. చివరికి కౌలు విధానం రాత పూర్వకం నుండి నోటి మాటకు మారింది. కౌలు రైతులకు ఎటువంటి హక్కులు లేకుండా పోయాయి. ఆచరణలో కౌలుదారీ చట్టం నిరుపయోగంగా మారింది. 1956లో రాష్ట్రాల పునర్వ్యస్థీకరణ చట్టం వచ్చింది. దేశంలోని రాష్ట్రాల సరిహద్దులు మారాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒకే రాష్ట్రంగా ఏర్పడిరది. 1956 లో ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టం ఆనాటి ప్రభుత్వం చేసింది. ఇది ఆంధ్రా ప్రాంతానికే పరిమితం. తెలంగాణలో 1950 కౌలుదారీ చట్టమే అమల్లో ఉంది. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ ప్రభుత్వం 2011లో తెచ్చిన కౌలుదారీ చట్టంలో లైసెన్స్ పొందిన కౌలు రైతులకు సంవత్సర ప్రాతిపదికన అర్హత కార్డులు ఇస్తామని ప్రభుత్వం పేర్కొంది. తెలంగాణలో అప్పటికి ఉన్న 17.4 లక్షల కౌలు రైతుల్లో 6.8 లక్షల మంది అర్హత కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా 2011 12లో 5.1 లక్షల మందికి మాత్రమే కార్డులు ఇచ్చారు. 201213లో 4.1 లక్షల మంది కౌలుదారులకే కార్డులు పరిమితమయ్యాయి. ఈ కార్డులు కూడా బ్యాంకుల నుంచి కౌలు రైతులకు పంట రుణాలు అందించలేక పోయాయి. అందుకు కారణం రైతుల అనుమతి పత్రం లేకపోవటమే. ఈ చట్టం కూడా కౌలు రైతులను మభ్యపెట్టి వారి సమస్యలను పక్కదారి పట్టించేందుకు తెచ్చిందే. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన కెసిఆర్ అసలు కౌలు రైతులనే గుర్తించలేదు. ఇది ఫ్యూడల్ అహంకారంనుంచి వచ్చిందే. రేవంతరెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కౌలు రైతుల పరిష్కార విధానాలు చేపట్టలేదు. తెలంగాణలో 2021 22లో వ్యవసాయ గణాంకాల లెక్కల ప్రకారం 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం కమతాల సంఖ్య 64 లక్షలు. అందులో దాదాపు 22 లక్షల కమతాలు కౌలు రైతులవే. వారి సాగు చేస్తున్న భూమి 42% గా ఉంది. ప్రతి ముగ్గురు రైతుల్లో ఒకరు కౌలురైతే. 91% కౌలు చెల్లింపు నగదు రూపంలో ఉండగా, 7.5 శాతం పంట రూపంలో చెల్లిస్తున్నారని, 38.3% ఒప్పంద సమయంలోనే పూర్తిగా కౌలు చెల్లిస్తుంటే, 20.5% సగం కౌలు ముందు సగం తర్వాత చెల్లిస్తున్నారని, 41% కౌలు పంట కోతల తర్వాత చెల్లిస్తున్నారని రైతు స్వరాజ్ వేదిక స్టడీ తెలియచేస్తున్నది. రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య, కౌలు భూమి విస్తీర్ణం నిరంతరం పెరుగుతూ ఉంది. అత్యధిక మంది కౌలుదారులు ముందుగానే కౌలు డబ్బులు చెల్లించి భూమి సాగు చేస్తున్నారు. పంట నష్టపోయిన సందర్భంలో ఎటువంటి సహాయం అందక అప్పుల్లో కూరుకుపోతున్నారు. భూమిని కౌలుకు ఇవ్వటం ప్రోత్సహించాలని ప్రపంచ బ్యాంక్ చెప్పినందుకు భారతదేశ రాష్ట్ర ప్రభుత్వాలు, భూసంస్కరణలు అమలు జరపకుండా భూమిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే వ్యవసాయ విధానాలు రూపొందిస్తున్నారు. దీన్ని సమర్థించుకోవటానికి చిన్న కమతాల వ్యవసాయం లాభదాయకం కాదని, ఉత్పాదక పెరగదనే ప్రచారం ప్రారంభించారు. వాస్తవంగా చిన్న కమతాల వల్లే ఎక్కువ దిగుబడులు వస్తున్నాయని అనేక సర్వేలు వెల్లడిరచాయి. మోడీ ప్రభుత్వ సూచనల మేరకు నీతిఆయోగ్ భూమిలేని పేదల వ్యవసాయ సామర్థ్యం మెరుగు పరచటం కోసమంటూ 2016లో వ్యవసాయ భూమి కౌలుపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోగల వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం రూపొందించింది. ఈ నమూన చట్టంలో ప్రభుత్వ అందించే అన్ని రకాల సహాయాలకు కౌలురైతులు అర్హులు అయ్యే విధంగా చట్టం రూపొందించినట్లు చెప్పింది. యజమానికి పూర్తి భద్రత కల్పిస్తూ, కౌలు రైతుకు భూమిపై ఎటువంటి హక్కు ఉండదని, దీర్ఘకాలికంగా భూమిని కౌలుకు తీసుకున్న వారసత్వంగా భూమిని పొందలేడని, ఎలాంటి సమయంలోనైనా కౌలుదారుని ముందుగా హెచ్చరించి కౌలు రద్దు చేసుకోవచ్చని నమూన చట్టంలో పేర్కొన్నారు. భూపంపిణీ గురించి చట్టంలో ప్రస్తావనే లేదు.

గత కౌలుదారీ చట్టాల్లోనూ, నీతిఆయోగ్ నమూనా చట్టంలో గాని కౌలురైతుకు ఎటువంటి హక్కులు లేవు. భూయజమాని ఇష్టాయిష్టాలపై భూమి కోసం కౌలు రైతు ఆధారపడి ఉండాలి. ఇలాంటి చట్టాలు కౌలు రైతుల సమస్యలు పరిష్కరించవు. మానవ మనుగడకు వ్యవసాయం ప్రధాన జీవనాధారం. అలాంటి వ్యవసాయంలో ఆరుగాలం కష్టపడి పంటలు పండిరచే రైతాంగం పరిస్థితి ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. సేద్యపు ఖర్చులు ఎక్కువ కావటం, అందుకు అనుగుణంగా పంటలకు ధరలు లభించకపోవటం, సంస్థాగత రుణాలు అందక అధిక వడ్డీలకు అప్పులు చేయటం, ప్రభుత్వం ప్రకటించే పరిహారాలు అందకపోవటం వల్ల రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో రైతు కుటుంబంపై 1,53,113 ఉండగా, కౌలు రైతు కుటుంబాలు మాత్రం సగటున 2.70 లక్షల రూపాయల అప్పుల్లో ఉన్నారు. ఇందులో రెండు లక్షలు ప్రైవేట్ వ్యక్తుల నుండి అధిక (24% నుండి 60% వరకు) వడ్డీలకు అప్పులు తీసుకున్నారు. రైతుల ఆత్మహత్యల్లో కూడా కౌలు రైతులు సంఖ్య ఎక్కువగానే ఉంది. పాలక ప్రభుత్వాలన్నీ భూస్వామ్య వర్గాల ప్రయోజనాలను కాపాడుతూ పేద, కౌలు రైతుల వ్యతిరేక విధాలు అనుసరిస్తూ ఉన్నాయి. ప్రభుత్వాలు చేసిన కౌలు చట్టాలన్నీ అందుకు అనుగుణంగానే ఉన్నాయి. ఈ చట్టాలేవి కౌలు రైతుల సమస్యలు పరిష్కరించలేక పోయాయి. ఈ వాస్తవాన్ని తెలంగాణ కౌలు రైతులు గమనించి సమగ్రమైన కౌలుదారీ చట్టం కోసం గత ఉద్యమాల స్ఫూర్తితో ఉద్యమించాలి.


# ఎల్ఐసీ గిన్నిస్ రికార్డు

ఎల్ఐసీ ఆఫ్ ఇండియా ఒక్కరోజులోనే 5,88,107 పాలసీల ద్వారా వెయ్యి కోట్ల రూపాయల ప్రీమియాన్ని 4,52,839 ఏజెంట్ల ద్వారా సేకరించి ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్‌బుక్‌లో చోటు సంపాదించింది. దీనికి సంబంధించి ఎల్ఐసీ చైర్మెన్ సిద్ధార్థ మహంతికి ధ్రువీకరణ పత్రాన్ని గిన్నిస్ బుక్ నిర్వాహకులు అందజేశారు. జనవరి 20న దేశవ్యాప్తంగా ''మాడ్ మిలియన్ డే'' పేరుమీద నూతన వ్యాపారాన్ని సేకరించే లక్ష్యంతో ఏజెంట్లందరినీ పుర మాయించి ఎల్ఐసీ ఈ ఘనత సాధించింది. ఆ కార్యక్రమాన్ని దిగ్విజం చేసిన ఉద్యోగులు, ఏజెంట్లు, మార్కెటింగ్ అధికారులు సర్వదా అభినంద నీయులు. ఎల్ఐసీ రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని రికార్డులను నెలకొల్పే



అవకాశముందని దీని ద్వారా ప్రస్ఫుటమవుతున్నది. గతేడాది ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) ఏజెంట్ల కమిషన్, తదితర మార్పులను ఏకపక్షంగా అమలు చేసింది. దీంతో సంస్థలో కొంత నిస్పృహ పూరిత వాతావరణం నెలకొంది. మరోవైపు చట్టాల్లో పెనుమార్పులు తీసుకొచ్చి విదేశీ పెట్టుబడికి అనుకూలంగా ఇన్సూరెన్స్ రంగాన్ని మార్చే ప్రయత్నాలను కేంద్రం ముమ్మరం చేసింది. ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీని తగ్గించడంపై తాత్సారం చేస్తున్నది. అవసరం లేకున్నా జరిపిన వాటాల ఉపసంహరణ (ఐపీఓ) కూడా ఎల్ఐసీకి నష్టదాయకమే. ప్రతికూల పరిస్థితులన్నింటి మధ్య ఒక్క రోజులోనే మహత్తర రికార్డును సాధించడానికి నెహ్రూ స్థాపించిన ఈ ఆధునిక దేవాలయం పట్ల ప్రజలకున్న విశ్వాసమే కారణం. ఎల్ఐసీలో మెజారిటీ కార్మిక సంఘమైన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) ప్రతి సంవత్సరం జనవరి 19ని ఇన్సూరెన్స్ బిజినెస్ జాతీయ దినోత్సవాన్ని నిర్వ హిస్తూ నూతన వ్యాపార విస్తరణ కోసం కృషిచేస్తున్నది. చైర్మెన్ పిలుపు మేరకు సదరు దినోత్సవాన్ని జనవరి 20న జరపాలని సభ్యులందర్నీ పురమాయించి ఈ మహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది. పాలసీదారులకు గట్టి నమ్మకదారిగా ఉంటూ ప్రతిఫలాత్మక ఫలితాలను ఇవ్వడంలో ముందున్న ఎల్ఐసీలోకి యుకరక్తం రావాల్సిన ఆవశ్యకత ఉంది. రానున్న పదేండ్లలో పెద్ద సంఖ్యలో ఎల్ఐసీలో ఖాళీలు ఏర్పడబోతున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయాలి. కానీ, కేంద్రం ఈ విషయంలో సహ కరించకపోవడం దురదృష్టకరం. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించుకునేందుకు, కొత్త నియామకాలను చేపట్టేందుకు, ప్రతిభావంతులైన ప్రస్తుత సిబ్బందిని మరింత కార్యోన్ముఖులను చేసేందుకు ఎల్ఐసీకి స్వయం ప్రతిపత్తి కల్పించడం ఎంతో అవసరం. ఇది దేశ ఆర్థిక స్వావలంబనను పరిపుష్టం చేసే అంశం. మనదేశంలో ఇన్సూరెన్స్ రంగంలో ఎల్ఐసీతో పాటు మరో 26 కంపెనీలు న్నాయి. ఎల్ఐసీ ఒక్కరోజులో సాధించిన ఘనతను కొన్ని కంపెనీలు ఏడాది మొత్తం పనిచేసినా సాధించట్లేదు. దీన్ని బట్టే ఎల్ఐసీ పట్ల ప్రజలకున్న విశ్వాసమేంటో అర్థమవుతున్నది. ప్రయివేటు కంపెనీల వ్యాపా రాల్లో యాభై శాతం తప్పుదోవలోనే జరుగుతున్నట్టు పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక సర్వే ఎత్తిచూపింది. ఆ కంపెనీల్లో సిబ్బంది తొలగింపు నిష్పత్తి కూడా ఎక్కువే. పైగా, అవి పట్టణ ప్రాంతాలకే పరిమితం. ఎల్ఐసీ మాత్రం తన లక్ష్యాన్ని ఏనాడు కూడా మర్చిపోలేదు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ మంది ప్రజలకు ఇన్సూ రన్స్ కవరేజీ అందించే బాధ్యతను భుజాన వ్టేసుకున్నది. ఇలాంటి తరు ణంలో ఎల్ఐసీని కేంద్ర ప్రభుత్వం బలపర్చడం దేశ భవిష్యత్తుకు అవసరం.

# నవభారత నిర్మాత పండిత నెహ్రూ



హిందూ స్త్రీల దాస్య విముక్తికి, సమానత్వ సాధనకు కృషిచేసి సంఘ సంస్కరణ కర్తగా, స్వతంత్ర భారతావని సాంప్రదాయాలు, విధానాల రూపశిల్పిగా, నవభారత నిర్మాతగా, పేరెన్నిక గన్నారు చాచా నెహ్రూ. వివాహం కనీస వయస్సును, 12 నుండి 15 కి పెంచడం, సతులు... పతుల నుండి విడాకులు తీసుకుని ఆస్తి వారసత్వ హక్కు పొందడం, వరకట్న పద్ధతిని చట్ట విరుద్ధం చేయడం, దేశ తొలి ప్రభుత్వాధినేతగా, సమాజ సంస్కరణలలో సఫలీకృతులయ్యారు, జవహర్ లాల్. న్యాయవాదిగా పరిపూర్ణ రాజకీయవేత్తగా, రచయితగా, దేశ స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధానిగా, భారత రాజకీయాలను అత్యంత ప్రభావితం చేసిన నెహ్రూ గాంధీ కుటుంబ అ మూలపురుషుడిగా సుపరిచితుడు అయిన నెహ్రూ, నేటి ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ నగరంలో కాశ్మీరీ బ్రాహ్మణ వంశంలో, ధనిక కుటుంబంలో, ప్రముఖ న్యాయవాది మోతీలాల్ నెహ్రూ, స్వరూప రాణిల తొలి సంతానంగా నవంబర్ 14, 1989లో జన్మించారు. సోదరీమణులైన కృష్ణ విజయలక్ష్మి పండిట్ లతో పాటు, "ఆనంద భవన్" లో ఆంగ్ల సాంప్రదాయ శిష్ట పద్ధతులలో పెరిగారు. బాల్యంలోనే హిందీ, సంస్కృతాలు, భారత సారస్వత గ్రంథాల పఠనా సక్తులు అయినారు. ఇండియన్ సివిల్ సర్వీసులో అర్హత పొందాలని తండ్రి కోరికను అనుసరించి, ఇంగ్లాండ్ నందలి హార్రో వెళ్ళాడు. పాఠశాల విద్య అక్కడ పూర్తిచేసి, 1907లో, కేంబ్రిడ్జ్ లో ప్రవేశ పరీక్ష రాసి, జీవశాస్త్ర అధ్యయనానికి కళాశాలకు వెళ్లి, 1910లో పట్టా పొందారు. అనంతరం న్యాయశాస్త్ర అ అధ్యయనానికి ఇన్నర్ టెంపుల్ వెళ్లి, 1912లో ఉత్తీర్ణుడై అక్కడే న్యాయవాద వృత్తి చేపట్టాడు. వెనువెంటనే భారతదేశానికి తిరిగి రావడం జరిగింది. 1919లో జలియన్వాలా బాగ్ దుర్ఘటనకు ప్రభావితుడై, కాంగ్రెస్ ఆధ్వర్యంలో, దేశ స్వాతంత్ర్య సంగ్రామానికి ఆకర్షితుడై, సంగ్రామంలో తన శక్తులు లోడ్డుటకు ఉద్యుక్తుడయ్యాడు. మొదట మోతీలాల్ నెహ్రూ కుమారుని నిర్ణయాన్ని వ్యతిరేకించినా, తర్వాత ఆయన సైతం సంగ్రామంలో భాగస్వామి అయినాడు. అనంతరం మహాత్ముని నమ్మిన బంటుగా నెహ్రూ గుర్తింపు పొందాడు. ఆ సమయంలో 9 ఏళ్ళు జీవితం అనుభవించాడు. జీవితం సమయం లోనే 1334 లో "గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ', 1936 లో తన జీవిత చరిత్ర 1946లో "ది డిస్కవరీ ఆఫ్ ఇండియా" రచనలు పూర్తిచేశాడు తొలిసారిగా గాంధీ నాయకత్వ పోరాటంలో, 1929 లో భారత జాతీయ కాంగ్రెస్ నేతగా, లాహోర్ సమావేశాలకు నాయకత్వం వహించాడు. 1936,1937,1940 లలో, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైనాడు. యువకునిగా ఉన్న నాటి నుండే జాతీయ కాంగ్రెస్ లో, వామపక్ష భావజాల ప్రభావితుడై, సంపూర్ణ స్వాతంత్ర్య సముపార్జన ఆసక్తుడై, గాంధీ సలహాలతో, ప్రజాకర్షణ గల నేతగా, సంస్కరణ వాదిగా స్వాతంత్ర్య సంగ్రామంలో ముఖ్య భూమిక నిర్వహించి గాంధీ అనంతరం, రెండవ అగ్రశ్రేణి నాయకుడిగా గుర్తించబడి నాడు.1916లో కాశ్మీరీ బ్రాహ్మణ వంశస్థులు రాలైన కమలా కౌల్ తో వివాహితుడైన నాడు. ఫలితంగా కుమార్తె ఇందిరా ప్రియదర్శిని 19 17 నవంబర్ 19న జన్మించింది. కమలా నెహ్రూ 19 46 లో క్షయ వ్యాధితో మృతి చెందగా, కుమార్తె ఇందిర, సోదరి విజయలక్ష్మిలపై, ఎక్కువగా ఆధార పడడం జరిగింది. 1947 నుండి 64 వరకు దేశ ప్రధానిగా ఉన్న నెహ్రూ, సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు లో ప్రధాన పాత్ర పోషించి, 1952 లో దేశ తొలి ప్రధాని గా ఎన్నుకొనబడినాడు. 1947 ఆగస్టు 15న స్వతంత్ర్య భారత పతాకాన్ని ఎగరవేసిన తొలి భారతీయుడిగా, గౌరవం దక్కించుకున్న ఘనత ఆయనది. పార్లమెంటరీ తరహాలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, స్వేచ్ఛావాదం, పేద అణగారిన వారి పట్ల అనురాగం, ప్రధానిగా ఆయన రూపొందించిన విధానాలపై ప్రభావం చూపాయి.1964 మే 27న తన 74వ ఏట పరమపదించాడు. పంచశీల సూత్ర అనువర్తిగా, అలీనోద్యమ స్థాపకులలో ఒకరిగా, యుద్ధానంతర కాల అంతర్జాతీయ ప్రముఖుడిగా, గౌరవసూచకంగా "పండిట్" గా పిలువబడిన నెహ్రూ, సుధీర్ఘ పదవీకాలం అనుభవాన్ని రంగరింప చేసుకున్న కూతురు ఇందిర, మనమడు రాజీవ్, ప్రధాని పదవులు పొందదానికి స్ఫూర్తి పొందా రనాడంలో, రవంతైనా అతిశయోక్తి లేదు.

# శనీశ్వర పూజతో అంతా శుభమే

"నీలాంజన సమాభాసం ! రవిపుత్రం యమాగ్రజం! ఛాయా మార్తాండ సంభూతం ! తం నమామి శనైశ్చరమ్" ! భారతీయుల జ్యోతిష శాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు మరియు కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్న గ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, రaడ, నిర్లిప్త వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవవారం శనివారం. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనై:క్రమతీతి అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృద్ర వాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి. సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికరమయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూప బోతున్నాడో అని నిరూపించడానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది. దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమ ధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శని దేవుడు వారి వారి కర్మ ఫలములను బట్టి జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా



ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమవాస్య రోజు శని జయంతి జరుపుకుంటారు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు కోవడానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి. బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాల గణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసుకో లేక, పార్వతీ దేవి తన కుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని బ్రహ్మ వైవర్త తదితరాలు తెలుపుతున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాసమాడాడట! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టు కున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళ్ళు, చేతులు నరికివేయ బడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు. శని దశ దుష్ప్రభావాలతో బాధపడే వారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినప్పప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగిపోతాయి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు. శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన, శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది. శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయ కారిగా ఉంటుంది. పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది. మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



# క్వాలిఫయర్-1లో పంజాబ్..

ఐపీఎల్2025లో పంజాబ్ కింగ్స్ లీగ్ దశను విజయంతో ముగించి అగ్రస్థానానికి దూసుకెళ్లింది. దీంతో ఆ జట్టు క్వాలిఫయర్1లో ఆడేందుకు అర్హత సాధించింది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని పంజాబ్ 18.3 ఓవర్లలోనే 3 వికెట్లే కోల్పోయి ఛేదించింది. ప్రియాంశ్ ఆర్య (62; 35 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), జోష్ ఇంగ్లిస్ (73; 42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ శతకాలు బాది జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. శ్రేయస్ అయ్యర్ (26*), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (13) పరుగులు చేశారు. ముంబయి బౌలర్లలో మిచెల్ శాంట్నర్ 2, జస్‌ప్రీత్ బుమ్రా ఒక వికెట్ పడగొట్టారు. ఇక, ఈ మ్యాచ్‌లో ముంబయి బ్యాటర్లలో సూర్యకుమార్ యాదవ్ (57; 39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఒక్కడే భారీ స్కోరు చేశాడు. ఓపెనర్లు రికెల్‌టన్ (27), రోహిత్ శర్మ (24) ఫర్వాలేదనిపించారు. హార్దిక్ పాండ్య (26), నమన్ ధీర్ (20), విల్ జాక్స్ (17) పరుగులు చేశారు. తిలక్ వర్మ (1) నిరాశపర్చాడు. పంజాబ్ బౌలర్లలో మార్కో యాన్సెన్ 2, అర్ష్‌దీప్ సింగ్ 2, విజయ్‌కుమార్ వైశాఖ్ 2, హర్‌ప్రీత్ బ్రార్ ఒక వికెట్ పడగొట్టారు. పంజాబ్‌పై ఓటమితో నాలుగో స్థానానికి పరిమితమైన ముంబయి.. గుజరాత్ టైటాన్స్ లేదా ఆర్సీబీతో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది. రేపు (మంగళవారం) లఖ్‌నవూతో జరిగే మ్యాచ్‌లో ఆర్సీబీ గెలిస్తే 19 పాయింట్లతో టాప్2లో నిలుస్తుంది. అప్పుడు గుజరాత్, ముంబయి మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ ఉంటుంది.





# రోహిత్ శర్మకు మరో షాక్ ఇవ్వనున్న గౌతమ్ గంభీర్..?

గౌతమ్ గంభీర్ వ్యాఖ్యలు రోహిత్ శర్మ అభిమానులకు ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, భారత క్రికెట్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ చర్చలు జరగడం సహజం. రాబోయే రోజుల్లో బీసీసీఐ వన్డే కెప్టెన్‌ను కూడా మర్చనుందా లేదా రోహిత్ శర్మనే కొనసాగించనుందా అనేది తెలియాల్సి ఉంది. భారత క్రికెట్‌లో కెప్టెన్సీ మార్పుపై వస్తున్న వార్తలు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. భారత టెస్ట్ క్రికెట్ కెప్టెన్సీకి రోహిత్ శర్మ వీడ్కోలు పలికిన తర్వాత, కొత్త కెప్టెన్ ఎంపికపై తీవ్ర చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో, టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ గంభీర్, మూడు ఫార్మాట్లకూ ఒకే కెప్టెన్ ఉండాలని తాను కోరుకుంటున్నట్లు పరోక్షంగా సూచించడం ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. ఇది రోహిత్ శర్మకు ''బ్యాడ్ న్యూస్''గా మారనుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఇప్పటికే టెస్ట్ ఫార్మాట్‌కు యంగ్ ప్లేయర్ శుభ్మన్ గిల్‌ను ఎంచుకున్న సంగతి తెలిసిందే. టీ20 ఫార్మాట్‌కు సూర్యకుమార్ యాదవ్ ఉండగా, వన్డే ఫార్మాట్‌కు రోహిత్ శర్మ సారథ్యం వహిస్తున్నాడు. ఒక కోచ్‌గా, మూడు ఫార్మాట్లకూ ఒకే కెప్టెన్‌తో పనిచేయడం చాలా సులువుగా ఉంటుందని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. ఒకే వ్యక్తి నాయకత్వంలో ప్రణాళికలు, వ్యూహాలు రూపొందించడం సమర్థవంతంగా ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు. అయితే, ప్రస్తుత క్రికెట్ ప్రపంచంలో, ఏడాది పొడవునా ఒకే ఆటగాడు అన్ని ఫార్మాట్లు ఆడటం, పైగా కెప్టెన్సీ బాధ్యతలను నిర్వర్తించడం అసాధ్యమని కూడా గంభీర్ అంగీకరించారు. 10 నెలల అంతర్జాతీయ క్రికెట్, ఆపై ఐపీఎల్ వంటి టోర్నమెంట్లు ఆటగాళ్లపై తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడిని కలిగిస్తాయని ఆయన వివరించారు. ఈ ఒత్తిడిని పంచుకోవడానికి ఇద్దరు కెప్టెన్లు ఉండటం మంచిదని గంభీర్ పేర్కొన్నారు.రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెన్సీకి రాజీనామా చేసినప్పటికీ, అతను వన్డే ఫార్మాట్‌లో కెప్టెన్‌గా కొనసాగుతానని స్పష్టం చేశారు. అయితే, గంభీర్ వ్యాఖ్యలు ఇప్పుడు రోహిత్ వన్డే కెప్టెన్సీకి కూడా ముప్పుగా మారగలవన్న చర్చకు దారితీశాయి. ఒకవేళ గంభీర్ మూడు ఫార్మాట్లకూ ఒకే కెప్టెన్ అనే తన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లాలని భావిస్తే, అప్పుడు రోహిత్ శర్మ స్థానంలో కొత్త కెప్టెన్‌ను నియమించే అవకాశం ఉంది.

# సర్ఫరాజ్‌కు సరైన అవకాశం రాలేదు

ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత క్రికెట్ జట్టుని శనివారం బిసిసిఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మకమైన ఈ సిరీస్‌కి ముందు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు రిటైర్‌మెంట్ ప్రకటించారు. తాజాగా ప్రకటించిన జట్టుకి కెప్టెన్సీ పగ్గాలు శుభ్‌మాన్ గిల్‌కు దక్కాయి. వైస్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ ఎంపిక అయ్యాడు. దాంతో పాటు కరుణ్ నాయర్, సాయి సుదర్శన్ టెస్ట్ జట్టులో స్థానం దక్కించుకున్నారు. అయితే భారత జట్టులో స్థానం కోసం ఎదురుచూస్తున్న సర్ఫరాజ్ ఖాన్‌కు ఈసారి కూడా నిరాశే ఎదురైంది. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన ఫిబ్రవరిలో జరిగిన ఇంగ్లండ్ సిరీస్‌తో టెస్ట్ క్రికెట్‌లోకి ఆరంగేట్రం చేసిన సర్ఫరాజ్.. ఆ తర్వాత బార్డర్‌గవాస్కర్ ట్రోఫీ జట్టుకి ఎంపిక అయ్యాడు. కానీ ఒక్క మ్యాచ్ కూడా అతనికి ఆడే అవకాశం రాలేదు. దీంతో ఆడే అవకాశం ఇవ్వకుండా అతనిపై వేటు ఎలా వేస్తారని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నారు. 'బార్డర్‌గవాస్కర్ ట్రోఫీ తర్వాత రెడ్‌బాల్ క్రికెట్ జరగలేదు. రంజీ మ్యాచ్‌లు జరిగినా గాయం కారణంగా సర్ఫరాజ్ ఖాన్ ఆడలేకపోయాడు. దీంతో అతను ఫామ్ నిరూపించుకోవడానికి సరైన అవకాశం దొరకలేదు. నేను గతంలో చూశాను.. జట్టు సిరీస్ ఓడిపోతే.. 13, 14, 15 స్థానాల్లో ఉన్న ఆటగాళ్లపై వేటు పడుతోంది' అని గవాస్కర్ పేర్కొన్నారు.

# ఆ నలుగురిలో నేను లేను




గత వారం రోజులుగా ఇండస్ట్రీని కుదిపేసిన థియేటర్ల బంద్ వ్యవహారం నిన్న ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లేఖతో కొత్త మలుపు తీసుకున్న సంగతి తెలిసిందే. పాలనలోకి వచ్చి ఏడాదైనా కనీసం ఓసారైనా ముఖ్యమంత్రిని కలిసే చొరవ తీసుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూనే రిటర్న్ గిఫ్ట్ కు థాంక్స్ అంటూ వ్యంగ్యంగా పరిశ్రమ తీరు పట్ల విమర్శించడం హాట్ టాపిక్ అయ్యింది. ఈ సందర్భంగా ఈ రోజు అల్లు అరవింద్ ప్రత్యేకంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి తనవైపు చెప్పాలనుకున్న విషయాలను వివరించారు. అందులో కొన్ని కీలకమైనవి ఉన్నాయి. ముఖ్యంగా ఇండస్ట్రీని గుప్పిట్లో పెట్టుకున్న ఆ నలుగురు గురించి.పదిహేనేళ్లుగా ఆ నలుగురు గురించి హైలైట్ చేస్తూ వస్తున్నారని, కానీ వాళ్ళలో నేను లేనని అరవింద్ కుండ బద్దలు కొట్టేశారు. ఏపీ తెలంగాణలో తనకు థియేటర్లు లేవని, హైదరాబాద్ లో ఉన్న ఏఏఏ తప్ప దేనికీ తాను ఓనర్ ని కానని తేల్చేశారు. అంతే కాదు ఆంధ్రప్రదేశ్ లో పదిహేను కంటే తక్కువ స్క్రీన్లు తనకు లీజులో ఉన్నాయని, ఇకపై వాటిని రెన్యూవల్ చేసే ఉద్దేశం లేదని క్లారిటీ ఇచ్చేశారు. పవన్ కళ్యాణ్ సినిమా వస్తున్న టైంలో బంద్ పిలుపు ఇవ్వడం ద్వారా దుస్సాహసం చేశారని చెబుతున్న అరవింద్ పవన్ సూచించినట్టు ఎప్పుడో చంద్రబాబు నాయుడుని కలవాల్సిందని, చేయకపోవడం తప్పేనని అన్నారు. పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన అల్లు అరవింద్ ప్రధానంగా ఆ నలుగురిలో లేనని చెప్పడానికే ప్రాధాన్యం ఇచ్చారు. అన్ని మార్గాలు మూసుకున్నప్పుడు బంద్ లాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి కానీ ఇలా హఠాత్తుగా పిలుపు ఇవ్వడం వల్లే తాను మీటింగులకు దూరంగా ఉన్నానని అరవింద్ అన్నారు.

# వెంకీ త్రివిక్రమ్ సినిమా ఇంత వేగంగానా



అల్లు అర్జున్ తో ప్లాన్ చేసుకున్న ఫాంటసీ మూవీ చాలా ఆలస్యమయ్యేలా ఉండటంతో దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆలోగా వేరే హీరోతో ఇంకో సినిమా ప్లాన్ చేసుకోవడం గురించి గత నెల నుంచే వార్తలు విరివిగా వస్తున్నాయి. విక్టరీ వెంకటేష్ తో ప్రాజెక్టు దాదాపు ఖరారైనట్టుగా ఇండస్ట్రీలో వినిపిస్తూనే ఉంది. తాజా అప్డేట్ ఏంటంటే దీని ప్రకటన ప్లస్ అఫీషియల్ లాంచ్ జూన్ 6న ఉండొచ్చట. ఆ మేరకు ముహూర్తం పెట్టారని తెలిసింది. ఇప్పటిదాకా ఈ కాంబోకు సంబంధించిన ఎలాంటి అఫీషియల్ న్యూస్ బయటికి రాలేదు. లీకులైనా సరే అవి విశ్వసనీయ వర్గాల నుంచి కావడంతో ఈ కలయిక మీద నమ్మకం కుదిరింది. హారిక హాసిని బ్యానర్ పై రూపొందే ఈ ఎంటర్ టైనర్ కు ఆనందరావు టైటిల్ పరిశీలనలో ఉన్నట్టు ఒక సమాచారం, నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి తరహాలో ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా ఇది ఉంటుందట. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ ఫన్, ఎమోషన్స్ కి పెద్ద పీట వేయబోతున్నట్టు సమాచారం. 2026 వేసవి విడుదలని టార్గెట్ చేసుకోబోతున్నట్టు తెలిసింది. ముందు సంక్రాంతి అనుకున్నారు కానీ అదే పండక్కు చిరంజీవి %% వెంకటేష్ మల్టీస్టారర్ వస్తోంది కనక ఒకే టైంలో క్లాష్ కి వెంకీ ఒప్పుకోరు కాబట్టి ఆ ఛాన్స్ లేనట్టే. త్రివిక్రమ్ సైతం హడావిడిగా తీసే ఉద్దేశంలో లేరట. ఎంత మెల్లగా తీసినా ఏడాది లోపే రిలీజ్ కావడం ఖాయం. సంగీత దర్శకుడి తమనే ఎంపికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. హీరోయిన్ గా రుక్మిణి వసంత్ పేరు తిరుగుతోంది కానీ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ డ్రాగన్ లో బిజీగా ఉన్న తను డేట్ల సర్దుబాటు గురించి చూస్తోందని వినికిడి.




# శేఖర్ కమ్ముల నుంచి ఊహించని ట్రాన్స్

జూన్ 20 విడుదలకు రెడీ అవుతున్న కుబేర టీజర్ ఇవాళ లాంచ్ చేశారు. ఒక్క డైలాగు లేకుండా కేవలం బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లో వచ్చే పాటతో నాగార్జున, ధనుష్, జిమ్ సరబ్ లను పరిచయం చేస్తూ విజువల్స్ ని మాత్రమే పొందుపరిచిన వైనం ఆసక్తికరంగా ఉంది. అక్కడక్కడా రష్మిక మందన్నని రివీల్ చేసినప్పటికీ ఆ ముగ్గురితోనే నిమిషంన్నర కంటెంట్ నిండిపోయింది. నాదే నాదే నాదే అంటూ డబ్బు కోసం మనిషి ఎంత దూరమైనా వెళ్తాడు, ఏదైనా చేస్తాడనే అంతర్లీన సందేశంతో శేఖర్ కమ్ముల చేసిన ప్రయత్నం విభిన్నంగా ఉంది. బాలీవుడ్, హాలీవుడ్ స్టైల్ మిక్స్ చేస్తూ దానికి టాలీవుడ్ కోటింగ్ ఇచ్చినట్టుగా ఉంది.బ్యాక్ గ్రౌండ్ లో దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెంటాడేలా ఉంది. ఒక కోటీశ్వరుడు, ఒక ప్రభుత్వ అధికారి, ఒక బిచ్చగాడు. వీళ్ళ మధ్య జరిగే మూడుముక్కలాటే కుబేర. ఒకరితో మరొకరికి సంబంధం లేని వృత్తుల్లో ఉన్న వాళ్ళు ఎలా కలుసుకున్నారనే పాయింట్ వెరైటీగా ఉండనుంది. ధనుష్ ని వెనకుండి నడిపించే పాత్రలో నాగార్జున ప్రాధాన్యత ఏంటో చిన్న క్లూస్ ఇచ్చిన కమ్ముల అంతకన్నా ఎక్కువ కథను గెస్ చేసే అవకాశం ఇవ్వలేదు. ఇంకా ట్రైలర్ బాకీ ఉంది కాబట్టి అప్పటిదాకా వేచి చూడాల్సిందే. మొత్తానికి అంచనాలు రేపడంలో శేఖర్ కమ్ముల సక్సెసయ్యారనే చెప్పాలి. ఇంకో పాతిక రోజుల్లో థియేటర్లకు వస్తున్న కుబేరకు పోటీ పరంగా వారం ముందు పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటుంది. ఒకవేళ దానికి పాజిటివ్ టాక్ వస్తే కాచుకోవడం అంత సులభంగా ఉండదు. కుబేర వచ్చిన వారం తర్వాత కన్నప్ప దిగుతాడు. మంచు విష్ణు చాలా ప్రెస్టీజియస్ గా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.



# సింహాన్ని కెలకొద్దు: బండ్ల గణేష్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. సినీ రంగంపై చేసిన విమర్శలు సెగలు పొగలు కాదు.. ఏకంగా మంటలు పుట్టిస్తున్నాయి. పవన్ కల్యాణ్ రాసిన ఘాటు, సుదీర్ఘ లేఖపై సినీ పెద్దల స్పందన ఎలా ఉన్నా.. పరిశ్రమలో తమకంటూ గుర్తింపు తెచ్చుకున్న కొందరు మాత్రం రియాక్ట్ అవుతున్నారు. ఇలాంటి వారిలో బన్నీ వాసు.. శనివారం రాత్రే పోస్టు చేయగా.. తాజాగా మరో నిర్మాత నాగ వంశీ కూడా రియాక్ట్ అయ్యారు. సినిమా పెద్దల మధ్య ఐక్యత లేదని.. సినీ రంగం ఏం చేస్తోందో కూడా అర్థంకావడం లేదని ఈ ఇద్దరు పేర్కొన్నారు.ఇక, తాజాగా మరో నిర్మాత, తరచుగా మీడియా ముందుకు వచ్చే బండ్ల గణేష్ మరింత ఘాటుగా స్పందించారు. పవన్ కల్యాణ్‌కు అభిమాని కూడా అయిన ఆయన.. సినీ పెద్దలను ఉద్దేశించి.. "సింహాన్ని కెలకొద్దు!" అని గట్టిగానే చెప్పకొచ్చారు. 'సింహాన్ని దూరంగా ఉండి చూడండి తప్పలేదు. దగ్గరికెళ్లి కెలికారా.. ఇక మీ ఇష్టం' అంటూ పవన్ కళ్యాణ్ ఫోటో జతచేసి పోస్ట్ చేశారు. తాజాగా పవన్ రాసిన లేఖ.. అదే సమయంలో పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లు సినిమా రిలీజ్‌కు ముందు హాళ్లను బంద్ చేస్తామన్న వ్యాఖ్యలు ఇండస్ట్రీలో మంటలు రేపాయి. బండ్ల గణేష్ రాసిన విషయం కూడా.. దాదాపు పవన్‌ను కెలకొద్దని.. ఆయనతో సర్దుకుపోయే విధంగా పనిచేయాలని కూడా నిర్మాతలు, దర్శకులకు సూచించినట్టు అయింది. పవన్ సింహంలాంటోడని.. ఆయన్ని కెలికితే ఊరుకోరని గణేష్ క్లారిటీ ఇచ్చేశాడు. కాగా.. ఒక్క మాటే గణేష్ పేర్కొన్నా.. పదునైన వ్యాఖ్య కావడంతో ఆయన పోస్టుకు ప్రాధాన్యం ఏర్పడింది.



# రావిపూడి దూకుడుకి చిరంజీవి బ్రేకు

ప్రమోషన్లలో తనకెవరూ సాటిరారనే రీతిలో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మెగా 157 విషయంలో అంతకంటే ఎక్కువ స్పీడ్ చూపిస్తున్నాడు. నయనతారతో ఇంట్రో ప్రోమో షూట్ చేయించి తమిళ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురి చేసిన ఈ యంగ్ డైరెక్టర్, ఇటీవలే రెగ్యులర్ షూటింగ్ మొదలైందనే దానికి సూచనగా చిరు కళ్ళమీద క్లాప్ కొట్టిన చిన్న క్లిప్ వదలడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. అయితే అనిల్ దూకుడుకి చిరు బ్రేక్ వేశారనే టాక్ అంతర్గతంగా వినిపిస్తోంది. ఇక్కడితో అప్డేట్స్ ఆపేయమని, ఓ రెండు షెడ్యూల్స్ అయ్యాక అప్పుడు మళ్ళీ ప్లాన్ చేసుకోమని మెగా స్టార్ సూచించారట.దీనికి కారణం లేకపోలేదు. మెగా 157 పుణ్యమాని రిలీజ్ కు రెడీగా ఉన్న విశ్వంభర మీద ఫ్యాన్స్ ఆసక్తి తగ్గిపోయే ప్రమాదం ఏర్పడిరది. టీజర్ తర్వాత మెగా ఫాంటసీ మూవీ నుంచి ఎలాంటి పబ్లిసిటీ మెటీరియల్ బయటికి రాలేదు. ఇటీవలే కేన్స్ ఫిలిం ఫెస్టివల్ లో నిర్మాత విక్రమ్ రెడ్డి ఏదో బుక్ లాంచ్ చేసి ఫోటోలు పంచుకున్నారు కానీ ఆ పుస్తకంలో ఉన్న రహస్యమేంటో చెప్పలేదు. ఆ మధ్య వచ్చిన రామ రామ లిరికల్ సాంగ్ కు వ్యూస్ అయితే భారీగా ఉన్నాయి కానీ సోషల్ మీడియాలో ఆశించినంత రీచ్ తెచ్చుకోని మాట వాస్తవం. అందుకే వేగం పెంచమని మెగా ఫ్యాన్స్ క్రమం తప్పకుండా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఇంకోవైపు తమ్ముడు పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు, ఓజి రెండు రిలీజ్ డేట్లు వచ్చేశాయి. విశ్వంభర మాత్రం అదిగో ఇదిగో అంటూ ఊరించడం తప్ప ఎలాంటి న్యూస్ వదలడం లేదు. ఇంకో స్పెషల్ సాంగ్ షూట్ చేయాల్సి ఉందనే ప్రచారం జరిగింది కానీ ఇప్పుడది ఉంటుందో లేదోననే అనుమానం ఫ్యాన్స్ లో తలెత్తుతోంది.